# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
4 ఆగస్టు 2026




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## అన్న ప్రసాద వితరణ

**బోధన్ ప్రతినిధి, ఆగష్టు 3 (నినాదం)**

బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శ్రీహరిసేవ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి నవిత – శ్రీకాంత్ ల పెళ్లిరోజు సందర్భంగా రోగులకు, సహాయకులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ తన్నీరు రాజ్యలక్ష్మి , సభ్యులు మంజుష, తదితరులు పాల్గొన్నారు.



కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలపై

## చర్యలు తీసుకోవాలి

### న్యూడెమోక్రసీ వినతి

**కొత్తగూడెం(చుంచుపల్లి), ఆగస్టు 3(నినాదం)**

రైతులను నష్టపరుస్తున్న కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాల విక్రయాలను తక్షణమే అరికట్టాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు సోమవారం చుంచుపల్లి తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వర్షాకాల వ్యవసాయ సీజన్‌ను ఆసరాగా చేసుకుని కొందరు ప్రైవేటు సంస్థలు కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలవడంతో పాటు ఆత్మహత్యలకు కూడా పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారని, గిరిజన రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు రైతులకు తగిన రుణాలు, సబ్సిడీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, పీవైఎల్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నరేష్, నాయకులు రాణి, స్వరూప, వెంకటేశ్వర్లు, భిక్షం పాల్గొన్నారు.

# నెలవారీ సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ

నేరాల నివారణతో పాటు ప్రతి కేసులో వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**సీసీటీఎన్ఎస్ ద్వారా కేసు రికార్డుల పరిశీలన.... కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**కామారెడ్డి రూరల్ ఆగస్టు 3 (నినాదం)**

సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్థాయి పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర నేరాల నివారణ,పెండింగ్ కేసుల దర్యాప్తు,శాంతిభద్రతలు,ప్రజా భద్రతకు సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షిస్తూ,ప్రతి కేసులోనూ వేగవంతమైన,నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్.ఓ.పి) ప్రకారం దర్యాప్తు పూర్తి చేసి నిర్ణీత గడువులోగా చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు.గ్రేవ్,నాన్–గ్రేవ్, పోక్సో,మహిళలపై నేరాలు,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ,మిస్సింగ్,ఎన్‌బీడబ్ల్యూ తదితర కేసుల దర్యాప్తును వేగవంతం చేసి,సైంటిఫిక్ ఎవిడెన్స్,సాంకేతిక ఆధారాలను సమర్థంగా వినియోగించడం ద్వారా నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక





కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను శ్రద్ధగా విని సత్వర పరిష్కారం అందించాలని ఎస్పీ తెలిపారు.ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరగాలంటే స్పందనలో మానవీయ దృక్పథం,సేవల్లో వేగం,దర్యాప్తులో నిబద్ధత ఉండాలని పేర్కొన్నారు.జిల్లాలో గంజాయి,మాదకద్రవ్యాల అక్రమ రవాణా,ఆర్థిక నేరాలు,సైబర్ మోసాలు,ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించి నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల్లో సైబర్ నేరాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు సూచించాలని తెలిపారు.నేరాల నివారణలో భాగంగా ప్రతి పోలీస్ అధికారి క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శించాలని,ప్రజలతో సమన్వయం పెంచుకోవాలని సూచించారు.వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమాచారం వేగంగా పోలీసులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు,నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి,బైండోవర్ చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైతే కొత్త రౌడీషీట్లు కూడా తెరవాలని సూచించారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని,ప్రతి గ్రామం,పట్టణంలోని ఎంట్రీ–ఎగ్జిట్ పాయింట్లు,ప్రధాన కూడళ్లు,వ్యాపార సముదాయాలు,ప్రార్థనా స్థలాలు,పరిశ్రమలు,పెట్రోల్ బంకులు,ధాబాలు తదితర ప్రాంతాల్లో కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్‌హెచ్‌వోలకు ఆదేశించారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా తరచూ తనిఖీ చేసి,సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు.డయల్–100కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,నాకాబందీలు,నైట్ పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే.నరసింహారెడ్డి,డీఎస్పీలు మధుసూధన్,శ్రీనివాసరావు,విట్టల్ రెడ్డి,గటుమాలు,ఉదయ్ భాస్కర్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్,సీఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నాకు న్యాయం చేయండి: కలెక్టర్ కు వృద్ధురాలి వినతి.

**కొడుకులు ఇంటి నుంచి పంపేశారు.**

**కలెక్టర్ కు వృద్ధురాలి వినతి.**

**కామారెడ్డి రూరల్,ఆగస్టు 03 (నినాదం)**

కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్కు చెందిన హాస్నీబీ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.భర్త చనిపోయిన తర్వాత కుమారులు తనను ఇంటి నుండి పంపేశారని,ఆస్తిలో హక్కు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు నెలకు రూ.4000/- పోషణ భరణం ఇప్పించాలని,ఇల్లు,ఆస్తిలో హక్కు కల్పించాలని కోరారు.తనను,కూతుళ్లను వేధిస్తున్నారని,చట్టపరమైన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అవసరమైతే కౌన్సెలింగ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు.



## సున్నం రాజయ్యకు సీపీఎం ఘన నివాళి

**గిరిజన హక్కుల పరిరక్షణే నిజమైన శ్రద్ధాంజలి: అన్నవరపు కనకయ్య**

**కొత్తగూడెం, ఆగస్టు 3(నినాదం)**

దివంగత మార్క్సిస్టు నేత, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఆరవ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక మంచికంటి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ, సున్నం రాజయ్య మచ్చలేని ప్రజానాయకుడిగా, గిరిజన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన నేతగా కొనియాడారు.మూడుసార్లు భద్రాచలం ఎమ్మెల్యేగా పనిచేసినా నిరాడంబర జీవితం గడిపి, ప్రజల సమస్యల పరిష్కారానికే అంకితమయ్యారని తెలిపారు. నేటి రాజకీయాల్లో విలువలు క్షీణిస్తున్న వేళ, రాజయ్య నిజాయితీ, నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం గిరిజనులను అడవుల నుంచి దూరం చేసే విధానాలను అమలు చేస్తోందని ఆరోపించిన కనకయ్య, సున్నం రాజయ్య స్ఫూర్తితో గిరిజన హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. జ్యోతి, కొక్కెరపాటి పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాల రూపకల్పనలో

## పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యం

**డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి డబుల్ ఎంట్రీలు, పొరపాట్లకు తావివ్వొద్దు**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 3 (నినాదం)**

సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, డిజిటలైజేషన్ పనుల పురోగతి, ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ అమలుపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్దేశించిన గడువులోగా పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...., ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటరు పేరు నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణ, చిరునామా మార్పు, లింగం, వయస్సు, ఇతర వ్యక్తిగత వివరాల్లో మార్పులకు సంబంధించిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి డబుల్ ఎంట్రీలు, నకిలీ నమోదులు, సాంకేతిక లోపాలు లేదా సమాచారం నమోదు చేసే సమయంలో పొరపాట్లు జరగకుండా అన్ని స్థాయిల్లో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా మాత్రమే నమోదు చేయాలని స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రజలు ఎన్నికల సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు అందించే సేవలను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలను పూర్తి స్థాయిలో తప్పులులేకుండా రూపొందించేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామనిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో గుర్తించిన ఎస్‌డీ అన్‌మ్యాపింగ్ ఎర్రర్ ఎంట్రీలకు సంబంధించిన ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, అవసరమైన సూచనలు, అభ్యంతరాలు తెలియజేయాలని కోరినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల సహకారంతో పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే విచారణ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన, కొల్లాపూర్ ఆర్డీవో, బన్సీలాల్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, డిటి కల్పన, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిత్య అన్నదానానికి విరాళం

**అచ్చంపేట ఆగస్టు 3( నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థాన నిత్య అన్నదాన కార్యక్రమానికి 25 వేల 116 రూపాయలు విరాళంగా వచ్చాయి. ఆలయము అభివృద్ధి పనులను మరియు భక్తులకు చేస్తున్న టువంటి నిత్య అన్నదాన కార్యక్రమం గాను అచ్చంపేట కు చెందిన అదుల్ల కార్తీక్ ధర్మపత్ని దీప్తి దంపతులు నిత్యఅన్నదానం గాను 25,116 విరాళంలను ఆలయ పాలక మండలి చైర్మన్ పర్యవేక్షణలో ఆలయ సిబ్బందికి అందజేసినారు. ఆలయ నిత్య అన్నదానమునకు విరాళం ఇవ్వడం దాని ద్వారా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయించడం చాలా సంతోషంగా ఉన్నదని వారు అన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయం నందు గణపతి పూజ ఉమామహేశ్వరి కుంకుమార్చన మరియు ఉమామహేశ్వరునికి అభిషేకం కుంకుమార్చన కార్యక్రమంలను నిర్వహింపజేసి.. ఆలయం నుంచి శేష వస్త్రము తో ఆలయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అధికారులు అర్చకులు వీరయ్య పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని శివుడికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభిషేకం

**కల్వకుర్తి జులై ఆగస్టు 3 (నినాదం)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ దివ్య మంగళ శాసనములతో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహాయాగం ముగింపు సందర్భంగా మహాపూర్ణాహుతి గురుపూజ అపభృద స్నానం నిర్వహించడం జరిగింది ఈ మహోత్సవంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శివునికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వేద పండితులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



మాట్లాడుతూ, ప్రపంచంలో శాంతి, సామరస్యం నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో మానవీయ విలువలు పెంపొందాలని, పరస్పర ప్రేమాభిమానాలు, ఐక్యతతో ప్రజలు ముందుకు సాగాలని అన్నారు. ఇలాంటి మహాయాగాలు దేశానికి, రాష్ట్రానికి, సమాజానికి శుభఫలితాలను అందిస్తాయని, విశ్వశాంతి కోసం జరుగుతున్న ఈ పవిత్ర యాగంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామీజీ ఆశీర్వాదాలు స్వీకరించి, రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలత కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు, వేపురు గోవర్ధన్, సంబు రమణ, రామస్వామి, దారమోని గణేష్, సురేష్,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఓసి టు డిప్ బ్లాక్‌ను వేలంపాటలో దక్కించుకున్న సింగరేణి కాలరీస్ కంపెనీ

హర్షం వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులు







**మణుగూరు ఆగస్టు 3 (నినాదం):**

మణుగూరు సింగరేణి కాలరీస్ కి గుండెకాయ లాంటి ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి కాలరీస్ సంస్థ వేలం పాటలో దక్కించుకోవడంతో, స్థానిక కార్మిక సంఘాలు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బొగ్గు గనుల వేలం పాటలో టీజీ జెన్కో, సింగరేణి కాలరీస్ సంస్థ వేలంపాటలో పోటీపడి ఓసి టు డిప్ బ్లాక్ సైడ్ను దక్కించుకోవడం స్థానిక ప్రజలను సింగరేణి కార్మికులను ఆనందంలో ముంచేసింది. గత కొంతకాలం నుంచి ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ రాష్ట్ర వ్యాప్తంగా సంచనలను సృష్టించింది. బ్లాక్ ను టీఎస్ జెన్కోకు అప్పచెప్పాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నట్టుగా భావించిన కార్మిక సంఘాలు ఆమరణ నిరాహార దీక్షకు, భారీ ర్యాలీ మణుగూరు పట్టణంలో నిర్వహించి అవధులు లేని పోరాటాలు చేశారు. ఓసి టు సైడ్ బ్లాక్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటించి ఎటువంటి హామీలు లేకుండానే ఆయన ప్రసంగం సాదా సీదాగా కొనసాగింది. దీనిపై కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉంటున్న నేపథ్యంలో, బొగ్గు గనుల శాఖ మంత్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఓసి టు డిప్ బ్లాక్లో పర్యటించి, ఇక్కడ కార్మికులకు ఎటువంటి హామీలు ఇవ్వకుండా మొఖం చాటేసి వెళ్లిపోయారు. దీంతో మణుగూరు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు కూడా ఆందోళన చేశారు. ఎట్టకేలకు బొగ్గు వేలంపాటలో ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి సంస్థ దక్కించుకోవడం చాలా హర్షనీయమని స్థానిక ప్రజలు సింగరేణి కుటుంబాలు, యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఓసి టు డిప్ బ్లాక్ పై సుదీర్ఘ పోరాటం నిర్వహించిన అధికారిక యూనియన్ ఏఐటియుసి పోరాట ఫలితంగానే ఓసి టు డిప్పు సైడ్ బ్లాక్ ను సింగరేణి కాకుండా ప్రైవేట్ పరం చేస్తుందని యూనియన్ నాయకులు రాంగోపాలం స్పష్టం చేశారు. సింగరేణి సంస్థలో యూనియన్లు ఉన్నప్పటికీని యాజమాన్యం పోకడలపై అడ్డుకట్ట వేసే నాయకులు లేకపోవడంతో, కార్మికులపై పని భారం పెంచుతూ ఉక్కుపాదంతో అణిచి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా సింగరేణి లో జరుగుతున్న అక్రమాలను ఎదుర్కొంటూ నిరవధిక పోరాటాల ద్వారానే కార్మిక విజయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఓసి టు డిప్ బ్లాక్ సాధించడంలో స్థానిక ప్రజలు వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు రాజకీయ పార్టీలు కృషి ఫలితంగా ఓసి టు డిప్ మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థ సాధించడం హర్షినియమని ఏఐటీయూసీ నాయకులు స్పష్టం చేశారు. డిప్ బ్లాక్ కోసం విరామం లేకుండా పోరాటం చేస్తున్న నాయకులకు అండగా నిలబడ్డా మణుగూరు స్థానిక ప్రజలకు వ్యాపారస్తులకు పలు రాజకీయ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు.

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం**

సింగరేణి కాలరీస్ ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ మణుగూరు సింగరేణి కాంగ్రెస్ సంస్థ వేలంపాటలో దక్కించుకోవడం చాలా హర్షినీయమని స్థానిక ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బొగ్గు గనుల శాఖ మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు కృషి ఫలితంగానే మణుగూరుకి ఓసి టు డిప్ బ్లాక్ చేసుకోవడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. డిప్ బ్లాక్ సైడ్ ను మణుగూరు సింగరేణికి వచ్చే విధంగా సహకరించిన మంత్రులకు ముఖ్యమంత్రికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఓసి టు బొగ్గు గని సైడ్ బ్లాక్ తో మణుగూరు భవిష్యత్తు మరో 40 సంవత్సరాలకే పొడిగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



భక్తిశ్రద్ధలతో 15 రోజులపాటు

## కొనసాగిన మహాయాగం

స్వామి వారికి అభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు

**కల్వకుర్తి ఆగస్టు 3 (నినాదం)**

కల్వకుర్తి,పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో నిర్వహించిన శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం సోమవారం ఘనంగా ముగిసింది. శ్రీకృష్ణ పీఠాధిపతి పరిపూజ్య శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక మహోత్సవం ముగింపు దశలో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకోవడం జరిగింది.భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా సాగింది. మహాయాగంలో భాగంగా రాధా–కృష్ణ శాంతి కళ్యాణ మహోత్సవం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, యజ్ఞాలు, పారాయణాలు, సీతారాముల పట్టాభిషేకం అనంతరం నిర్వాహకులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని, విశ్వశాంతి నెలకొనాలని ప్రత్యేకంగా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతిరోజూ భక్తుల రద్దీతో యాగశాల ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. 15 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించిన శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం విజయవంతంగా ముగియడం పట్ల నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

మంగళవారం । తెలంగాణ
4 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

చెరుకు రైతుల సమస్యలను
## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ఆగస్టు 3(నినాదం):** చెరుకు రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా, పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టించారు. మల్లాపూర్ మండలంలోని ముత్యం పేట నిజాం చక్కెర కర్మాగారం గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసి వేయబడి చెరకు రైతులు కామారెడ్డిలో ఉన్న ప్రైవేటు చెక్కెర ఫ్యాక్టరీతమ చెరుకు తరలించడం వల్ల అదనంగా రూ. 400 భారం పడుతుందని చెరుకు రైతులు ఇబ్రహీంపట్నం మండలంలో నిర్వహించిన సర్ పునఃశ్చరణ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావును కలిసి తమ సమస్యలు తీసుకెళ్లగానే స్పందించిన జువ్వాడి కృష్ణారావు చెరకు రైతుల సమస్య పరిష్కారం కోసం సంబందిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముత్యం పేట లో మూతపడ్డ చక్కెర కర్మగారాన్ని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు

## 5 నుంచి సమగ్ర భూ సర్వే గ్రామ సభలు.



**పాలేరు ఆగస్టు 03( నినాదం):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే పై అవగాహన కల్పించేం దుకు 5 నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి తహశీల్దార్ పి. రాంప్రసాద్ తెలిపారు. సోమవారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం ప్రకారం భూ సర్వే చేసేందుకు మండలం లోని పలు గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. భూ సర్వే చేసే విధానం పై అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 5 న కొంగర (రైతు వేదిక) తిరుమలాపురం ( గ్రామ పంచాయతీ కార్యాలయం), రామచంద్రాపురం (గాంధీ సెంటర్) లలో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 6 న చందా పురం (అనాసాగారం, గ్రామపంచాయతీ). ఆచార్లగూడెం 1 ( గ్రామపంచాయతీ కార్యాలయం). కోనాయిగూడెం (గ్రామపంచాయతీ కార్యాలయం) లలో సభలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు పాల్గొని భూ సర్వే పై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల రెవిన్యూ ఇన్సె పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు ఉన్నారు.

## నిత్య అన్నదానానికి విరాళం



**అచ్చంపేట ఆగస్టు 3( నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీఉమామహేశ్వర స్వామి దేవస్థాన నిత్య అన్నదాన కార్యక్రమానికి 25 వేల 116 రూపాయలు విరాళంగా వచ్చాయి. ఆలయము అభివృద్ధి పనులను , భక్తులకు చేస్తున్నటువంటి నిత్య అన్నదాన కార్యక్రమం గాను అచ్చంపేట కు చెందిన అదుల్ల కార్తీక్ ధర్మపత్ని దీప్తి దంపతులు నిత్యఅన్నదానం గాను 25,116 విరాళంలను ఆలయ పాలక మండలి చైర్మన్ పర్యవేక్షణలో ఆలయ సిబ్బందికి అందజేసినారు. ఆలయ నిత్య అన్నదానమునకు విరాళం ఇవ్వడం దాని ద్వారా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయించడం చాలా సంతోషంగా ఉన్నదని వారు అన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయం నందు గణపతి పూజ ఉమామహేశ్వరి కుంకుమార్చన ఉమామహేశ్వరునికి అభిషేకం కుంకుమార్చన కార్యక్రమంలను నిర్వహిం పజేసి.. ఆలయం నుంచి శేష వస్త్రము తో ఆలయ సిబ్బంది సన్మానిం చారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అధికారులు అర్చకులు వీరయ్య పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పీవీ టీకా



**భీమదేవరపల్లి ఆగస్టు 3 (నినాదం):** సర్వికల్ క్యాన్సర్ నివారణకు భారత ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని సోమవారం పి. వి. రంగారావు గురుకుల పాఠశాలలో నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 14--15 సంవత్సరాల వయస్సు గల 35 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకా అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14--15 ఏళ్ల బాలికల తల్లిదండ్రులు అపోహలకు లోనుకాకుండా సమీప ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందించే టీకాను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డా. రూబీనా, డా. రహ్మాన్, సూపర్వైజర్ వాణి, మోహన్, స్టాఫ్ నర్స్ అరుంధతి, ఏఎన్ఎంలు స్వరూప, లత, ఆశా కార్యకర్త అజిత, పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రీన్, భార్గవి, హారిక తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష
వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ పద్మ



**చింతపల్లి, ఆగస్టు 3 (నినాదం) :**పుట్టిన శిశువుకు తల్లిపాలు శ్రీరామరక్ష వంటివని, ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ పద్మ సూచించారు. ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి ఆదేశాల మేరకు సోమవారం మండలం లోని గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరనగర్ (మాల్) రెండవ అంగన్వాడి కేంద్రం, మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ లోని అంగన్వాడి కేంద్రం, వర్కాలలోని అంగన్వాడి కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పద్మ మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు పాలు, గుడ్లు వంటి పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అలాగే యుక్తవయస్సు వచ్చిన తర్వాతే బాలికలకు వివాహాలు నిర్వహించాలని, చిన్న వయసులో వివాహాలు ఆరోగ్యపరమైన సమస్యలకు దారితీస్తాయని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బాదేపల్లి స్వప్న, గోవింద్ అంజలి, కురుమేటి పుణ్యాలు,ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు లావణ్య, రాధిక, ఆయాలు బక్కమ్మ , శారదాంబ,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమరసతా సమాజ నిర్మాణమే లక్ష్యం
## బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్



**జగిత్యాల, ఆగస్టు 3(నినాదం):** సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్" వివరాలను బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ తెలిపారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్ర ప్రెస్ క్లబ్ లో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ మాట్లాడుతూ సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్ ద్వారా సమాజం లో సమానత్వం, సామాజిక ఐక్యత,సోదరభావశిమరింత పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని నారపాక అశోక్ పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు సూచనలమేరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ నాయకత్వంలో వారణాసిలో సంత్ గురు రవిదాస్ మహారాజ్ సంచరించిన పవిత్ర ప్రదేశాల నుండి పవిత్ర మట్టిని సేకరించి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా కలశాన్ని స్వీకరించి తెలంగాణకు తీసుకొచ్చినట్లు అశోక్ వివరించారు. ఆదిలాబాద్ నుండి ప్రారంభమైన ఈ పవిత్ర కలశ యాత్ర తెలంగాణలోని ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామానికి చేరుకుని సంత్ రవిదాస్ మహారాజ్ సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తుందన్నారు ఈ కార్యక్రమాలు జూలై 29, నుండి 2027 ఫిబ్రవరి 4 వరకు 6 నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. సంత్ రవిదాస్ మహారాజ్ సమానత్వానికి, సామాజిక న్యాయానికి, మానవత్వానికి ప్రతీక అని నారపాక అశోక్ అన్నారు. కుల, మత, వర్గ వివక్షలను వ్యతిరేకిస్తూ "అందరూ సమానులే" అనే సందేశాన్ని ప్రపంచానికి అందించారని, ప్రేమ, సేవ, భక్తి, సమరసత జీవన తత్వమని పేర్కొన్నారు. సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్ ద్వారా సమాజంలో సామాజిక ఐక్యతను బలోపేతం చేయడం, సంత్ రవిదాస్ ఆశయాలను ప్రతి ఇంటికీ చేర్చడం, సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ --సబ్కా విశ్వాస్ --సబ్కా ప్రయాస్ అనే బీజేపీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ ప్రధాన ఉద్దేశ్యమని నారపాక అశోక్ స్పష్టం చేశారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ , సంత్ రవిదాస్ మహారాజ్ వంటి మహనీయులను భారతీయ జనతా పార్టీ అత్యున్నత గౌరవంతో స్మరిస్తుందని నారపాక అశోక్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవశీ నిర్వహిస్తోందని, ఆయనకు సంబంధించిన చారిత్రక ప్రదేశాలను కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల తో అభివృద్ధి చేసిందని అశోక్ చెప్పారు. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీపై రిజర్వేషన్ల అంశంలో అనేక దుష్ప్రచారాలు జరిగాయని, గతంలో దళితుల పట్ల చేసిన హామీలను నెరవేర్చకుండా వివిధ రాజకీయ పార్టీలు వ్యవహరించిన విషయాల ప్రజలకు తెలియజేస్తూ ఎస్సీ సమాజంలో చైతన్యం తీసుకురావడమే బాధ్యతగా భావిస్తున్నామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీల విశేష ప్రయోజనం పొందుతున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సామాజిక న్యాయం, సాధికారత, సమాన అవకాశాల దిశగా దేశం ముందుకెళ్తుందని నారపాక అశోక్ అన్నారు. తెలంగాణలో కూడా ఎస్సీ సమాజం మరింత అభివృద్ధి చెందేలా కలిసికట్టుగా పని చేయాలని నారపాక అశోక్ అభిప్రాయపడ్డారు. ఈ అభియాన్‌లో భాగంగా జగిత్యాల జిల్లాలో సంత్ రవిదాస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం, దీప ప్రజ్వలన, సమరసతా ప్రతిజ్ఞ,యువత, మహిళలు, ఎస్సీ సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలతో అవగాహన సామాజిక ఐక్యత కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు పిలుపునిస్తూ,సంత్ రవిదాస్ మహారాజ్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, కుల వివక్షకు తావులేని సమరస సమాజ నిర్మాణంలో అంతా భాగస్వాములు కావాలని నారపాక అశోక్ విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఎస్సీ మోర్చా నిర్వహిస్తున్న సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అశోక్ కోరారు. జగిత్యాల జిల్లా ప్రజలకు సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో జయప్రదానికి సహకరించాలని నారపాక అశోక్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ తో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్ర శేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, నలువల తిరుపతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్, కార్యదర్శి జుంబర్తి దివాకర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, బీజేపీ నాయకులు మర్రిపెల్లి సత్యం, జున్ను రాజేందర్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు తడగొండ అంజయ్య, కొత్తూరి అంజి, బెక్కం అశోక్, సట్ట రవి రాజు, ఉయ్యాల స్వామి, కొత్తూరి బాబు, గిరిమ్మల్లా రఘు, అంకమళ్ల అనిల్, బీజేపీ, ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా..

ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాట
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమం..
గర్భిణీలు, బాలింతలకు కీలక సూచనలు



**కమాన్ పూర్ ఆగస్టు 3 (నినాదం):** పెద్దపల్లి జిల్లా పెంచికల్‌పేట్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం అత్యంత ముఖ్యమని, పుట్టిన తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహనఅంగన్వాడీ సిబ్బంది గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల అవసరం, సమతుల్య పోషకాహారం, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణ, శుభ్రత పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. తల్లిపాలే శిశువుకు తొలి రోగనిరోధక రక్షణ అని వివరించారు. ప్రతి శిశువుకు తల్లిపాలు అందించాలని ప్రతిజ్ఞకార్యక్రమంలో పాల్గొన్న తల్లులు తల్లిపాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుని, ప్రతి శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కౌసల్య, ఈశ్వరి, ఎఎన్ఎం మేటిల్డ, ఆశా కార్యకర్తలు కల్యాణి, సుమలత, గ్రామ మహిళలు, గర్భిణీలు, బాలింతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బి. ఆర్. ఎస్ నాయకుల అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ....
# ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..





**ధర్మారం ఆగస్టు 3 (నినాదం):** టిఆర్ఎస్ నాయకులు ఎల్లంపల్లి ప్రాజెక్టు నియోజకవర్గ అభివృద్ధిపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఈరోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంది మేడారం పంప్ హౌస్ వద్ద ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ తో ముందుకు సాగుతుందని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నంది పంప్ హౌస్ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి సరఫరా అవుతుందని వాస్తవాలను విస్మరించి ఎల్లంపల్లి నీటిని కాలేశ్వరం నీరుగా చూపిస్తూ టిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు కాలేశ్వరం పేరుతో సత్య ప్రచారాలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని కాలేశ్వరం నీరుగా ప్రచారం చేస్తున్న బి ఆర్ఎస్ నాయకులు కొప్పుల ఈశ్వర్ జీవన్ రెడ్డి తమ వ్యాఖ్యల పై ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తీదేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో
## రాష్ట్రపతి, ప్రధానమంత్రి చిత్రపటాల ఏర్పాటు



**చింతపల్లి, ఆగస్టు 3 (నినాదం)** మండలంలోని తీదేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలను సోమవారం ఘనంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్ పాల్గొని చిత్రపటా లను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అలంకరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, జాతీయ ఐక్యత, దేశభక్తి భావనలను ప్రతి పౌరుడు గౌరవించి ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాగిల్ల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్, బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు, తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ప్రస్తుత ఉపసర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మర్ల యాదగిరి పాల్గొన్నారు. బూత్ కన్వీనర్ బొడ్డు ఆంజనేయులు, బొడ్డు గణేష్, బెక్కం సాయికుమార్, పల్లగుట రాములు, కొరివి యాదగిరి, రాసిక వెంకటేష్, సందే లక్ష్మయ్య, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**భీమదేవరపల్లి ఆగస్టు 3 (నినాదం):** నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రథమ్, అసెంచర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 7న ముల్కనూర్ ఎస్ఆర్కే స్కూల్‌లో నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ జిల్లా ప్రతినిధి మైస బాబు కోరారు. "కెరీర్‌ను నిర్మించడం--భవిష్యత్తును సురక్షితం చేయడం" అనే అంశంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగాల్లో అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. నమోదు పూర్తిగా ఉచితమని, ఎంపిక ప్రక్రియ, విద్యార్హతలు తదితర వివరాలను అభ్యర్థులకు తెలియజేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించే ఈ జాబ్ మేళాలో భీమదేవరపల్లి మండలానికి చెందిన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు 9014697041ను సంప్రదించాలని సూచించారు.

చెరువు కుంటలో పడి
ఇద్దరు హాస్టల్
## విద్యార్థుల దుర్మరణం



**మల్యాల, ఆగస్టు 3 (నినాదం):** మల్యాల మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో జగిత్యాల మండలం తారక రామనగర్ కు చెందిన జగన్నాథం సుశాంత్ నాలుగవ తరగతి నిజామాబాద్ జిల్లా మోర్తాడుకు చెందిన వనం విష్ణు ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం పాఠశాల పక్కన ఉన్న భీమన్న గుట్ట కొత్త కుంట చెరువు కుంటలో పడి దుర్మరణం పాలయ్యారు . హాస్టల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు విద్యార్థులు ఉదయం 9 గంటల ప్రాంతం హాస్టల్ నుండి పక్కన ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లారని తెలుపగా దాదాపు మూడు గంటల ప్రాంతంలో పాఠశాల నుండి మలవిసర్జన కోసం అని బయటకు వెళ్లినట్లు సమాచారం. పక్కనే ఉన్న చెరువు దగ్గర సదరు విద్యార్థుల దుస్తులు ఉండగా అక్కడ ఎవరు కనబడకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని జాలర్ల సహాయంతో విద్యార్థుల శవాలను బయటకు బయటకు తీశారు. మల్యాల తాసిల్దార్ శ్రీనివాస్, సిఐ రాజకుమార్ పర్యవేక్షణలో విద్యార్థుల మృతదేహాలను జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

దేవాలయం భూములను
## కాపాడండి..!
జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత..

**పాలేరు ఆగస్టు 03( నినాదం )** దేవాలయం భూములను కాపాడాలని అమ్మగూడెం కు చెందిన అడపాల రమేష్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ను అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన శ్రీరాజగోపాలస్వామి దేవాలయం కు సర్వే నెంబర్ 258 లో 17.12 ఎకరాలు, సర్వే నెంబర్ లో 263 లో 3,29 ఎకరాలు, సర్వే నెంబర్ 264 లో 15.12 ఎకరాలు మొత్తం 36.13 ఎకరాలు భూమి ఉంది. దేవాలయం భూములను కొంత మంది భూ ఆక్రమణ చేయటంతో పాటు మరి కొంత మంది ఏకంగా ఆక్రమణ తో పాటు విక్రయాలు కూడ 'చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవాలయం భూములలో బోర్లు కూడా వేశారని ఆరోపించారు. భూమి లో నుంచి పైపులైన్లు దర్జాగా వేసుకున్నారన్నారు. దేవాలయం కు చెందిన భూమి ని ఆక్రమణ చేసి విక్రయాలు చేపడుతున్న వారి పై సమగ్ర విచారణ చేసి దేవాలయం భూమి ని స్వాధీనం చేసుకుని దేవాలయం భూములను కాపాడాలని కోరారు. ఆక్రమణదారుల పై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

యువత సామాజిక సేవలో
## ముందుండాలి..
రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**పాలేరు ఆగస్టు 03( నినాదం):** యువత సామాజిక సేవలో ముందుండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సూచించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం యువత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాల పై యువత విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు తో పాటు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు,యువత షేక్ సైదా, షేక్ మహబూబుపాషా, లాల్పాషా తదితరులు.

సీజనల్ వ్యాధులు రాకుండా
## ముందస్తు చర్యలు తీసుకోవాలి.



**పాలేరు ఆగస్టు 03( నినాదం):** సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి మాధవి సూచించారు. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు పంచాయతీ లో సోమవారం ఉచిత వైద్య శిభిరం ను నిర్వహించారు. పలువురు కు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బయట ఆహార పదార్థాలను తినకుండా సాధ్యమైనంత వరకు ఇంటి ఫుడ్ కు ప్రాధ్యానత ఇవ్వాలని సూచించారు. మన చేతుల్లోనే మన ఆరోగ్యం ఉందన్న విషయం ను తెలుసుకోవాలని సూచించారు. దోమ పుట్టకుండా. కుట్టకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాళోత్ కళావతి,ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గుండు రవి. ఏఎన్యం రమణ, సూపర్వైజర్ విజయకుమారి, ఆశా కార్యకర్తఅరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఎనిమిది వినతులు..



**చేవెళ్ల. (నినాదం):**చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం ఎనిమిది వినతులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు, పింఛన్లకు సంబంధించి ఆరు దరఖాస్తులు ఉన్నాయి. వినతులను సంబంధిత శాఖలకు పంపించి నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు..

## ఉద్యోగ భద్రత కల్పించాలి.. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



**భీమదేవరపల్లి ఆగస్టు 3 (నినాదం):** భూ భారతి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా భూ భారతి ఉద్యోగుల సంఘం సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. సంఘం అధ్యక్షుడు మంచాల సాయిరాం మాట్లాడుతూ, ప్రతిపాదిత పోస్టుల కోతతో వందలాది మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందినే కొనసాగిస్తూ పోస్టుల కోత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముత్తినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షురాలు సోమ సాగరికతో పాటు పలువురు ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నినాదం
మంగళవారం, తెలంగాణ
04 ఆగస్టు 2026
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ



**అల్వాల్, ఆగస్టు 3(నినాదం):** అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు పలు ఫిర్యాదులు స్వీకరించారు. ఆదివారంబోనాల పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఆలయాల వద్ద శుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వెంకటపురం పోచమ్మగుడి సభ్యులు తెలిపారు కమిటీ సభ్యులు డిసి భోగేశ్వరులకు ఆహ్వాన పత్రం అందజేశారు. పరిసర ప్రాంతాలను శుభ్రపరచి బీజి0గ్ పౌడర్ వేయాలని డీ.సీ భోగేశ్వర్లు కు తెలిపారు. పోచమ్మ గుడికి దగ్గరలో రోడ్డును కబ్జా చేసి నిర్మాణ పనులు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కమిటీ సభ్యులు కోరారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పద్మారావు, నిమ్మ కృష్ణారెడ్డి, మల్లేష్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అకుతోటపల్లిలో క్వారీలు, స్టోన్ క్రషర్ల ఏర్పాటుపై గ్రామస్థుల ఆందోళన



**ఆమనగల్లు, ఆగస్టు 3(నినాదం):** ఆమనగల్లు మండలం అకుతోటపల్లి గ్రామంలో ప్రతిపాదిత క్వారీలు, స్టోన్ క్రషర్ల ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు మరోసారి వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్లు 302, 304లో క్వారీల ఏర్పాటు వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో క్వారీలు ఏర్పాటు చేయడంపై వారు అభ్యంతరం తెలిపారు. అధికారుల సంయుక్త తనిఖీ సమగ్రంగా జరగలేదని, బ్లాస్టింగ్ మరియు శబ్ద కాలుష్యం వల్ల రోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడతారని పేర్కొంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం మరో అవకాశం

### స్పెషల్ డ్రైవ్ ఫేజ్ ద్వారా ఆగస్టు 11వరకు అడ్మిషన్‌లు




**ఉప్పల్, ఆగస్టు 3(నినాదం):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ ప్రత్యేక డ్రైవ్ దశ ప్రకటన వెలుబడింది. ఇంటర్మీడియట్ లో బైపిసి, ఎంపిసి తో చదివిన విద్యార్థులను వెంటనే నమోదు,రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కోరారు. దోస్త్ కన్వీనర్ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ,విద్యార్థులు డిగ్రీ ప్రవేశాలకోసం నమోదుకు ఆగష్టు 11 చివరితేదీ కాగా,వెబ్ ఆప్షన్ లు కు ఆగష్టు 12 చివరితేదీ అన్నారు. సీట్ల కేటాయింపు ఆగష్టు 14న జరుగుతుందని అన్నారు. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్,కళాశాలలో సర్టిఫికేట్ వెరిఫికేషన్ కు ఆగష్టు 18 చివరితేదీ అని తెలిపారు. అన్ని రకాల సహాయం కోసం కళాశాల కార్యాలయాన్ని సందర్శించవచ్చనీ, 8686939844, 8985927019 లను సంప్రదించవచ్చని తెలియజేశారు. కళాశాల దోస్త్ కోడ్ 12816 అని తెలిపారు.

## ఆమనగల్లు ఎస్సై సంతోష్ రెడ్డిని సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం



**ఆమనగల్లు, ఆగస్టు 3(నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సంతోష్ రెడ్డిని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యువకులు గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా చూడాలని, ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు. యువతలో చైతన్యం తెచ్చేలా సంఘం మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మీసాల రమేష్, జాయింట్ సెక్రెటరీ ఎండి అప్సర్, కల్చలర్ ఆక్టివిటీ అధ్యక్షులు వస్పుల ప్రభుశంకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ లండశీ శివ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత ఖాదర్ మాతృమూర్తి మృతి, ఎమ్మెల్యే పరామర్శ



**ఆమనగల్లు, ఆగస్టు 3 (నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాదర్ మాతృమూర్తి సోమవారం స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఈ విషాద సమాచారం తెలుసుకున్న వెంటనే కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్,స్థానిక నేతలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఖాదర్ నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు ఖాదర్, మెకానిక్ బాబా, విజయ్, అలీమ్, నాజర్,శివ ,ఫెరోజ్, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గీతంలో మంత్రముగ్ధులను చేసిన మోహినియాట్టం యుగళ నృత్య ప్రదర్శన

**పటాన్చెరు, ఆగస్టు 03 (నినాదం):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మోహినియాట్టం యుగళ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. నిష్ణాతులైన నర్తకులు నీమా నిఖిల్, వీణా ఉన్నికృష్ణన్ గీతం డాన్స్ స్టూడియోలో ఈ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. గీతంలోని నృత్య అధ్యాపకురాలైన మైథిలి మరట్ అనూప్ సీనియర్ శిష్యులైన ఈ ప్రదర్శకులు, ఆమె ప్రఖ్యాత బృందానికి ప్రాతినిధ్యం వహిస్తూ అనేక ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవాలతో పాటు జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఇద్దరు నర్తకులు మోహినియాట్టంలో డిప్లొమాలు కలిగి ఉండగా, నీమా నిఖిల్ దూరదర్శన్ గ్రేడెడ్ కళాకారిణి కూడా. ఇది శాస్త్రీయ నృత్య సంప్రదాయంలో ఆమెకున్న ప్రావీణ్యాన్ని ప్రతింబిస్తుంది. లలితా సహస్రనామం నుంచి ఎంపిక చేసిన శ్లోకాల ఆధారంగా, కేరళ యొక్క విశిష్టమైన భక్తి, నాటకీయ సంగీత సంప్రదాయమైన భావోద్వేగభరితమైన సోపాన సంగీతానికి అనుగుణంగా, మైథిలి మరట్ అనూప్ నృత్య దర్శకత్వం వహించిన హృద్యమైన దేవిస్తుతితో ఈ ప్రదర్శన ప్రారంభమైంది. మోహినియాట్టానికి నిర్వచనం ఇచ్చే సౌందర్యం, భక్తి, భావయుక్తమైన సొగసును ఈ ప్రదర్శన అద్భుతంగా ఆవిష్కరించింది. రెండవ ప్రదర్శనగా మహారాజా స్వాతి తిరునాల్ స్వరపరిచిన ఉత్సాహభరితమైన పండుగ సంగీత రూపకం 'ఉత్సవప్రబంధం' ప్రదర్శించారు. భావయుక్తమైన కథనం, సుందరమైన అభినయం ద్వారా, నృత్యకారులు ఒక అద్భుతమైన బంగారు తామర ఆకారపు రథంపై విచ్చేసిన దేవత ఎవరనే దానిపై ఒక ఊహాగానాల ఆటగా సాగే సరదా సంభాషణను ప్రదర్శించారు. ఆ దైవ స్వరూపం దేవతల రాజు అయిన ఇంద్రుడని ఒక నృత్యకారిణి సూచిస్తే, ఇంద్రునికి వెయ్యి కళ్ళు ఉండాలని మరొకరు ప్రతివాదన చేస్తారు. చంద్రునికి ఉండే మచ్చ లేకపోవడం వల్ల, ఆయన గుర్తింపు కూడా ప్రశ్నించేలా చంద్రుడితో సహా ఇతర దైవిక అవకాశాలతో ఈ





సంభాషణ కొనసాగుతుంది. ఆసక్తికరమైన ఈ సంభాషణ చివరికి, ఆ దైవం సాక్షాత్తు పద్మనాభ స్వామి అని వెల్లడి కావడంతో ముగిసింది. దాని గేయ సౌందర్యం, నాటకీయ ఆకర్షణతో ఇది ప్రేక్షకులను ఆనందపరిచింది. ఈ ప్రదర్శన ప్రఖ్యాత డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ స్వరపరిచిన ఉత్సాహభరితమైన 'థిల్లాన'తో ముగిసింది. లయబద్ధమైన వైభవాన్ని, సుందరమైన కదలికలను మేళవించిన తెలుగు సాహిత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అధ్యాపక బృందం, విద్యార్థులు, కళాభిమానులు ఈ ప్రదర్శనను ఘనంగా ప్రశంసించారు. నృత్యకారుల సాంకేతిక నైపుణ్యం, భావవ్యక్తీకరణ, రంగస్థల ప్రదర్శన పట్ల వారికున్న అభిరుచిని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కళాత్మక నైపుణ్యాన్ని పెంపొందించడానికి, భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి, నిష్ణాతులైన కళాకారులతో క్రమం తప్పని ప్రదర్శనలు, సంభాషణల ద్వారా గీతం హైదరాబాదు ప్రాంగణంలో ఉత్సాహభరితమైన సృజనాత్మక వాతావరణాన్ని సృష్టించడానికి లలిత, ప్రదర్శన కళల విభాగం చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో ఇటువంటి కార్యక్రమాలు ఒక భాగమని పేర్కొన్నారు.

## గరీబోళ్లను... ఆదుకుంటేనే ఆత్మసంతృప్తి





### జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా

**జవహర్ నగర్, ఆగస్టు 3 (నినాదం):** గరీబోళ్లను ఆదుకుంటేనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని, మానవత్వాని కంటే మించిన మరో మంచి గుణం లేదని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో సమ్మయ్య అనే దివ్యాంగుడు 15 రోజుల క్రితం కారు ఢీకొట్టడంతో ఆస్పత్రి పాలు అవ్వగా ఆదివారం రోజు తీవ్ర అస్వస్థకు గురై గాంధీ దావఖానలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన శ్రీనివాస్ రూ.5000 రూపాయలు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగుల కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటానని భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా నిలబడతానని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గతంలో సమ్మయ్య గృహ నిర్మాణానికి కూడా శ్రీనివాస్ గుప్త సహాయపడ్డారని గుర్తు చేశారు. జవహర్ నగర్ లో వికలాంగులకు అండగా ఉంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీనివాస్ కు రాష్ట్ర తెలంగాణ వికలాంగుల సమితి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాసరెడ్డి, చెన్నాపురం రమేష్, నరసింహ, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు నేర్చుకోవాలి

### ఏజీఎం పురుషోత్తం రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 3 (నినాదం):** విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు నేర్చుకోవాలని ఏజీఎం పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సహా తో పాల్గొని స్కూల్ కేబినెట్ లీడర్లను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓమురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు, అనంతరం ఏ. జి.ఏం పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్యాబిన్ ఎలక్షన్ నిర్వహించడం ద్వారా విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అవగాహన కలుగుతుంది అన్నారు,ప్రతి ఏడాది క్రమం తప్పకుండా బొల్లారం నారాయణ పాఠశాలలో కేబినెట్ ఎలక్షన్ నిర్వహించి,మంచి నాయకత్వము ఉన్న విద్యార్థులను ఎంపిక చెయ్యడం జరుగుతుందన్నారు,విద్యార్థులకు చదువుతో పాటు ఇటువంటి సామాజిక ప్రయోజిత కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని భవిష్యత్తులో ఉన్నతశిఖరాలనుఎదగడానికిదోహదపడుతుందని పేర్కొన్నారు, ప్రిన్సిపాల్ డా, జాస్మిన్ మాథ్యూస్ మాట్లాడుతూ విద్యార్థులకు చైతన్య పరిచేందుకు స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు, భారత రాజ్యాంగం పట్ల భారతదేశ ఎన్నికల ప్రక్రియ పట్ల వారికి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమే అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ కిరణ్, దీప్తి, అకడమిక్ డీన్ ప్రదీప్ చంద్ర, వి పి శ్రావణి, ఏవో జంగిటి శ్రీనివాస్, పి. ఈ. టి. సంపత్, మధు, పాఠశాలయాజమాన్యంపాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న మయూరి నగర్ ప్రజలు





### చిరు జల్లుకే చెరువులుగా మారిన కాలనీ రోడ్లు.. పట్టించుకోని అధికారులపై తీవ్ర ఆగ్రహం

**రామచంద్రపురం, ఆగస్టు 03(నినాదం) :** రామచంద్రపురం మండలంలోని మయూరి నగర్ కాలనీలో అధికారులు, ప్రభుత్వ తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆకాశంలో చిన్న మబ్బు కరిస్తే చాలు, ఇక్కడి రోడ్లు నదులను, చెరువులను తలపిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షానికే రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదాచారులు అష్టకష్టాలు పడుతున్నారు. ఇటీవల కాలనీలో అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు పనులే ఈ దుస్థితికి ప్రధాన కారణమని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్ల పనుల పేరుతో తవ్విన గోతులను సక్రమంగా పూడ్చకుండా, మట్టి రోడ్లను అలాగే వదిలేయడంతో వర్షానికి బురదమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది.

**ప్రమాదాల అంచున వాహనదారులు:**
బురదలో కూరుకుపోయిన రోడ్లపై ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నా యని, ప్రజలు గాయాలపాలవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నుంచి కదలలేని దుస్థితి: పరిస్థితి ఇలాగే కొనసాగితే చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు వచ్చే సాహసం కూడా చేయలేని భయానక వాతావరణం నెలకొంది. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీస స్పందన లేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారంటూ కాలనీవాసులు మండిప డుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, వర్షపు నీరు నిలవకుండా శాశ్వత డ్రైనేజీ, మరమ్మతు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## ముదురు వరి నారు వేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### వ్యవసాయ విస్తరణ అధికారి నాగర్జున



**తొగుట ఆగస్టు 3 ( నినాదం ):** వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున బండారుపల్లి గ్రామం వరి పంటను పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పనిసరి పరిస్థితుల్లో 40 రోజులు దాటిన నారును నాటాల్సి వచ్చినప్పుడు యాజమాన్యంలో తగిన మార్పులు చేసుకుంటే, దిగుబడి తగ్గకుండా చూసుకోవచ్చు అయితే ముదురు నారు నాటే రైతులు, యాజమాన్యంలో తగిన మార్పులు చేసుకోవటం తప్పనిసరి. పొలంలో మొక్కల సాంద్రత తగిన విధంగా వుండేలా చూసుకోవడమే కాకుండా ఎరువులు, కలుపు నివారణ చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. నాటే సమయంలో నారు కొనలను కత్తిరించాలి. ముదిరిన నారును 15 సెం.మీ x 10 సెం. మీ దూరంలో, చదరపు మీటరుకు 66 మొక్కల సాంద్రత వచ్చేలా, కుదుళ్ల సంఖ్యను పెంచి నాటు వేయాలి. సిఫారసు చేసిన మోతాదు కంటే 25% ఎక్కువ నత్రజని (ఎకరానికి అదనంగా 10–12 కిలోల నత్రజని) ఎరువును వేయాలి. మొత్తం నత్రజనిలో 70% నాటే సమయంలో, మిగిలిన 30% పానికిల్ ప్రారంభ దశలో (వరి కంకి మొదలు దశ) వేయాలి. భాస్వరం మరియు పొటాష్ ఎరువులు పూర్తిగా చివరి దుక్కిలోనే వేసుకోవాలి. కలుపు నివారణ తప్పనిసరి నాటు వేసిన నుండి 45 రోజుల వరకు కలుపు లేకుండా చూసుకోవాలి అని సూచించారు.

## ఫెన్సింగ్ తీసిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలి

### పెట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 23 నందు విలువైన ప్రభుత్వ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలి

### ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పెట్బషీరాబాద్ లోని సర్వే నెంబర్ 23లో విలువైన రెండు ఎకరాల స్థలానికి రెవెన్యూ అధికారులు జూన్ నెలలో ఫెన్సింగ్ వేస్తే ఫెన్సింగ్ ని తొలగించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమికి మళ్లీ ఫెన్సింగ్ వేసి రక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలని ప్రజావాణిలో అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ భూమిని గతంలో కేటాయించిన విధంగా డీసీపీ కార్యాలయానికి వాడుకునే విధంగా చూడాలని, లేనియెడల ప్రజా అవసరాల కోసం కేటాయించి కాపాడాలని ఈ సందర్భంగా ఆకుల సతీష్ కోరారు. కుత్బుల్లాపూర్ అధికారులు ప్రభుత్వ భూమిని ప్రైవేటు బిల్డర్ వాడుకోకుండా కందకాలు తవ్వడం జరిగింది. ఇప్పటివరకు పోలీసులకి ఫిర్యాదు చేయనట్టు సమాచారం, తక్షణమే ఫెన్సింగ్, బోర్డు తొలగించి కబ్జాకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో కోరారు.

## గ్రామాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకం

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**దుబ్బాక, ఆగస్టు 3 (నినాదం):** గ్రామాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని, మహిళల సూచనలు గ్రామ ప్రగతికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి గ్రామంలో నిర్వహించిన "మహిళల స్వరం -- మహిళల గ్రామం" మహిళా సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య సేవలకు సంబంధించిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతతోనే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తాయని బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, బడ్జెట్ రూపకల్పన, అభివృద్ధి పనుల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా అందించే ఆర్థిక సహాయం ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నారెడ్డి, బాల్శెట్టి నందం, వార్డు సభ్యులు కొండల్, మాధురి, గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల యాదగిరి, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## 10 ఏళ్ల తక్కువ వోల్టేజీ సమస్యకు పరిష్కారం

- పదేళ్లుగా రైతులు, వినియోగదారులకు తప్పని ఇబ్బందులు
- కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మార్పుతో సమస్యకు చెక్
- ఇన్చార్జి ఏఈ కె. సురేష్ చారి ఆధ్వర్యంలో పనుల పరిశీలన



**రేవల్లి, న్యూస్, ఆగస్టు 3 (నినాదం) :** రేవల్లి మండలంలో గత పదేళ్లుగా కొనసాగుతున్న తక్కువ వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా విద్యుత్ శాఖ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇన్‌ఛార్జ్ సహాయ ఇంజనీర్ కె. సురేష్ చారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మార్పు, ఫీడర్ల విభజన పనులు చేపడుతున్నారు. రేవల్లి గ్రామంలో జరుగుతున్న పనులను సోమవారం ఇన్చార్జి ఏఈ స్వయంగా పరిశీలించారు. తక్కువ వోల్టేజీ కారణంగా రైతులు పంటలకు నీరు అందించడంలో, గృహ వినియోగదారులు విద్యుత్ పరికరాల వినియోగంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లి అనుమతులు పొందిన అనంతరం పనులు ప్రారంభించి నట్లు పేర్కొన్నారు. త్వరలోనే మండల ప్రజలకు మెరుగైన వోల్టేజీతో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించాలని, విద్యుత్ సమస్యలు ఉంటే 1912కు లేదా సంబంధిత విద్యుత్ ఉపకేంద్రానికి ఫిర్యాదు చేయాలని కోరారు.

## భూ అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరిన సిపిఎం నాయకులు



**అమరచింత, ఆగస్టు 3,( నినాదం):** పేదల కోసం ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు భూ అసైన్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు ఎండి జబ్బ జబ్బార్ జీఎస్ గోపి మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. సోమవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్ లో మంత్రి శ్రీహరిని సిపిఎం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ, అనేక పేద కుటుంబాలు స్వంత ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు. చేస్తున్నప్పటికీ, స్థానికంగా ఇళ్ల స్థలాల కేటాయింపులో పారదర్శకత మరియు సమర్థత కొరవడిందని పేర్కొన్నారు. పేదలకు న్యాయంగా మరియు పారదర్శకంగా ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు ప్రత్యేకంగా భూ అసైన్‌మెంట్ కమిటీ" ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ఏలాంటి పారదర్శకత లేకుండా అందరికీ నాయ్యం జరగాలశిటే అసైన్మెంట్ కమిటీలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి ఒకరిని హ కమిటీ లో తీసుకోవాలని మంత్రి గారిని కోరారు. ఈ కమిటీ ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి త్వరితగతిన స్థలాలు కేటాయించే అవకాశం ఉంటుందని అన్నారు. ఉదాహరణకు అమరచింత మండల కేంద్రంలో గత 3సంవత్సరాలనుండి పేదలు గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్నా కూడా అసైన్మెంట్ కమిటీ లేనందుకు పెండింగ్ లో ఉన్న పరిస్థితి కాబట్టి ఇలాంటి సమస్యలు పరిష్కారానికి కమిటీ ముఖ్యం అనేది మంత్రి గారికి వివరించారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన మంత్రి స్పందిస్తూ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## తాడిచెర్ల డేంజర్ జోన్ సమస్య పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు చొరవే కారణం: నిర్వాసితుల కమిటీ



**మల్హర్, ఆగస్టు 03 (నినాదం):** తాడిచెర్ల టీఎస్‌జెన్‌కో డేంజర్ జోన్ పరిధిలోని నివాస గృహాల సేకరణ ప్రక్రియ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతోనే ప్రారంభమైందని తాడిచెర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి, భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు, ఈజీసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్ తెలిపారు. సోమవారం తాడిచెర్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత పదేళ్లుగా డేంజర్ జోన్ ప్రజలు అనేక ఉద్యమాలు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జెన్‌కో అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారని తెలిపారు. దీని ఫలితంగా 2026 మే 26న జెన్‌కో సంస్థ రూ.261 కోట్లకు పైగా నిధులను జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని, అనంతరం జూలై 17 నుంచి ప్రభుత్వ అధికారులు డేంజర్ జోన్‌లో సర్వే ప్రారంభించారని చెప్పారు. కోర్టు కేసుల వల్లే ఈ ప్రక్రియ ప్రారంభమైందని కొందరు చేస్తున్న ప్రచారం అవాస్తవమని వారు ఆరోపించారు. కోర్టు తీర్పు వెలువడకముందే నిధుల జమ, సర్వే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ బొబ్బిలి రాజుగౌడ్, దన్నపునేని సురేష్‌రావు, కేసారపు చంద్రయ్య, రామిడి గట్టయ్య, అర్ని సత్యనారాయణ, ఇందరపు సిద్దు తదితర నిర్వాసితులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



**కోదాడ, ఆగస్టు 3 (నినాదం):** నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు విమర్శించారు. సుందరయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు, గ్యాస్, పెట్రోల్ ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోటగిరి వెంకటనారాయణ, మిట్ట గనుపుల ముత్యాలు, జంగపల్లి శ్రీను పాల్గొన్నారు.

## న్యాయవాది మల్లయ్య
# దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 3 నినాదం :** న్యాయవాది మల్లయ్యను దారుణ హత్య చేసిన నిదతులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ కోర్టు పరిధిలోని పెంట్లవెల్లి లో న్యాయవాది మల్లయ్యను అత్యంత దారుణంగా హత్య చేయడం సభ్య సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న న్యాయవాదిపై ఇంతటి క్రూరమైన దాడి జరగడం అత్యంత అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టప్రకారం అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుడు మల్లయ్య కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు తగిన ఆర్థిక సహాయం, కుటుంబ సభ్యుడికి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బోల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, జగతయ్య, ఎం.డి. నేహాల్, సూదగాని శ్రీహరి, సిసా శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, జిట్టా భాస్కర్ రెడ్డి, పిడుగు ఐలయ్య మల్లేష్ హైమద్ తదితరులు పాల్గొని మల్లయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తూ నిందితులపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**తొర్రూరు, ఆగస్టు 3 (నినాదం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలోని రైతులకు ఆధునిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ మంత్రి, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికా రులను పలు మార్లు కలిసి, మార్కెట్ యార్డుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేయడంతో పాటు నిధుల కోసం నిరంతరం కృషి చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టుదల, ప్రత్యేక చొరవ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కొడకండ్ల మరియు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధి పనులకు మొత్తం రూ.3.35 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. ఇందులో కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ.2.43 కోట్లు మంజూరవగా, మార్కెట్ యార్డులో భారీ కవర్డ్ షెడ్ నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, ఆర్.ఓ. ప్లాంట్‌తో కూడిన గది నిర్మాణం, దేవరుప్పుల సబ్ మార్కెట్ యార్డులో నాబార్డ్ గోదాం చుట్టూ పాక్షిక ప్రహరీ గోడ నిర్మాణం వంటి కీలక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అలాగే తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ.92 లక్షలు మంజూరై, మార్కెట్ యార్డు ప్రధాన ద్వారం నుంచి గోదాం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకురావడంలో మరింత సౌకర్యం కలగనుంది. ఈ నిధుల మంజూరుతో పాలకుర్తి నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్లు మరింత ఆధునికంగా రూపుదిద్దుకోనున్నాయని, రైతులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయని స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొడకండ్ల, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, రైతులు, హమాలీలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఈ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ ఒ మార్కెటింగ్ శాఖ మంత్రికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పీఆర్సీ ప్రకటించి వెంటనే అమలు చేయాలి

- పెండింగులో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలి
- టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి



**కమలాపూర్, ఆగస్టు 3 (నినాదం):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్‌కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, మర్రిపెల్లి గూడెం, ఉప్పల్, వంగపెల్లి,కమలాపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయులతో సమావేశాలను సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శినన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం ఉపాధ్యాయులు ఉద్యమించాలని పిలుపుని చ్చారు. పి ఆర్ సి గడువు ముగిసిమూడు సంవత్సరాలు దాటినప్పటికీ ప్రభుత్వం తాత్సారంచేస్తున్నదన్నారు. తక్షణమే పీఆర్సీ రిపోర్టు తెప్పించు కుంటానని చెపిపినముఖ్యమంత్రి మాటలు అమలులోకి రాలేదన్నారు . పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఆరు డీఏలను, ఉపాధ్యాయుల వివిధ రకాల పెండింగ్ బిల్లులను క్షణమే విడుదల చేయాలనికోరారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి పర్యవేక్షణపోస్టులను భర్తీ చేయాలన్నారు. నూతన ఆరోగ్య పథకం కోసం గత మూడు నెలలుగా ఉపాధ్యాయుల వేతనం నుండి ఒకటిన్నర శాతాన్ని జమ చేస్తున్నప్పటికీ నేటికీ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే ఆరోగ్య పథకం మార్గదర్శకాలను విడుదల చేసి, జాప్యం లేకుండా వైద్యాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించి,వారికి రెగ్యులర్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటును చేసే జీవో 25ను సవరించాలని, ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక టచర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల మూసివేత ఆలోచనలను విరమించుకోవాలన్నారు. ఈ సమావేశాలలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, గొడిశాల రమేష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉజ్జేతుల రాజు, లకుం భాస్కర్, నాయకులు బైరోజు వెంకటేశ్వర్లు, రాములు నాయక్, నిగ్గుల భిక్షపతి, మురళీమోహన్ , వివిధ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్లకు ఘన సన్మానం

**అమరచింత, ఆగస్టు 3, (నినాదం):** నీట్ పరీక్ష ఫలితాల్లో అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులకు అమరచింత వాసి సయ్యద్ ఫరూక్ (బి ఒ డి) ప్రాజెక్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సూచన మేరకు విద్యార్థులకు సోమవారం వారి నివాసాల వద్ద సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరచింతకు చెందిన ఖాజా హుస్సేన్ కుమార్తె నుజహత్,555 మహమూద్ కుమార్తె అసిఫా నౌసిన్ 440, శ్రీనివాసులు కుమారుడు జగన్ 441 మార్కులు సాధించారు. వీరికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. నీట్ పరీక్షలో ఈ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని సయ్యద్ ఫరూక్ సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని ఆయన సూచన మేరకు నిర్వహించారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించారని, భవిష్యత్తులో డాక్టర్లుగా రాణించి పేదలకు మెరుగైన వైద్యం అందించే దిశగా వారు కృషి చేయాలని సయ్యద్ ఫరూక్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీడీ కార్మిక కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కోఆ ప్షన్ సభ్యులు ఎస్ అజయ్, ఎండి అండ్ సారీ, షేక్ పాషా, కే వెంకటస్వామి పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

### మధ్యాహ్న భోజనం, పౌష్టికాహార పంపిణీ పరిశీలన



**రేవల్లి, ఏదుల న్యూస్ : ఆగస్టు 3 (నినాదం) :** వనపర్తి జిల్లా ఏదుల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ సర్పం చ్ పగడాల సంతోషమ్మ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక పాఠ శాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో "బాలల స్నేహపూర్వక గ్రామాన్ని నిర్మిద్దాం" నినాదంతో బాలసభ నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు, అవసరాలను గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)లో చేర్చాలని నిర్ణయించారు. తర్వాత అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చంటి పిల్లల తల్లులకు గుడ్లు, పౌష్టికాహార పొడిని పంపిణీ చేశారు. అంగన్‌వాడీ పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమాల్లో ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయుడు,అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అమరచింత మండలానికి ఎస్‌బీఐ ఏర్పాటుకు సూత్ర ప్రాయ అంగీకారం

**అమరచింత, ఆగస్టు 3, (నినాదం):** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో భారతీయ రిజర్వు బ్యాంకు (ఎస్బిఐ) బ్యాంకు ఏర్పాటుకు ఎస్బిఐ డీజీఎం సునీల్ గౌయల్, సిజిఎం సునీల్, ఏబిఎం రాజేంద్ర కుమార్ లు అంగీకరించినట్లు అమరచింత డెవలప్మెంట్ ఫోరమ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డితో కలిసి కోఠీ లోని ఎస్బిఐ కార్యాలయంలో డీజిఎం, సిజిఎం ఏ ఏజీఎం లను కలిశారు. రానున్న 3 నుంచి 4 నెలలలో బ్యాంకు సేవలు అమరచింత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడనికి కృషి చేస్తామని అన్నట్లు ఫోరం సభ్యులు తెలిపారు. బ్యాంకు ఏర్పాటు కోసం తీవ్రంగా కృషి చేసిన లక్ష్మి కాంత్ రెడ్డి కి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# క్విట్ ఇండియా తరహాలో ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో

### సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు



**అమరచింత, ఆగస్టు 3, (నినాదం):** ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలని కార్మిక రైతు వ్యవసాయకార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మండల కేంద్రం లోని జి యస్. భవన్ లో మండలసదస్సు నిర్వహించారు. మున్సిపల్‌కార్యదర్శి ఎమ్. ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సి. ఐ. టి. యు జిల్లా అధ్యక్షులు. ఆర్. ఎన్. రమేష్. వ్యవసాయకార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. రైతు సంఘశీ జిల్లా కోశాధికారి బి. వెంకటేష్ లు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరుగుజైల్ భరో కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలను వేలాదిగా సమీకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామ్రాజవాదులకు లొంగిపోయి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను ప్రధానంగా మక్కజొన్నలు, పత్తి,పాలు,చేపలు జీరో టాక్స్ తోని దేశంలోకి దిగుమతి చేసుకోవడానికి అంగీకరించడం దేశ రైతాంగం ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే కాక వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేయడం కోసం కుట్ర పన్నుతున్నాడని విమర్శించారు. ఈ విధానాలను విరమించుకోకుంటే రైతాంగం ఆగ్రహానికి మోడీ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి పారిశ్రామిక యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి జి రామ్ జి పేరుతోని కేంద్ర ప్రయోజిత పథకం తీసుకురావడం గ్రామీణ పేదల పొట్ట కొట్టడమేనని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం చాలా చురుకుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నదని అన్నారు. దేశంలోని ఘనులు, అడవులు, ప్రకృతి వనరులను ఇప్పటికే కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున కట్టబెట్టారు. విద్యుత్తును కూడా ఆదానీ, అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే విద్యుత్ బిల్లును తీసుకొచ్చాడని ఆయన విమర్శించారు. పేదలకు రైతాంగానికి మొత్తం రాష్ట్ర ప్రయోజనాలకే విఘాతం కలిగించే విద్యుత్ బిల్లును వ్యతిరేకించవలసిన రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం అడుగులకు మడుగులోత్తడానికి పూనుకొని విద్యుత్ బిల్లును రాష్ట్రంలో అమలు చేయడం కోసశీ ప్రయత్నం చేస్తున్నాడని అందులో భాగమే రాష్ట్రంలో మూడవ డిస్కం తీసుకొస్తున్నాడని అన్నారు. ఈ విధంగా రైతులు పారిశ్రామిక కార్మికులు వ్యవసాయ కూలీల ప్రయోజనాలను దెబ్బ కొట్టి పెట్టుబడిదారుల ఖజానా నింపడం తన కార్యక్రమంగా మోడీ పెట్టుకున్నాడని అందులో భాగమే రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అని అన్నారు. బుచ్చన్న. నాగేంద్రమ్మకె. శంకర్. రాజు, మోహన్, కుర్వకాశి శ్రీను,మహేష్, హరికృష్ణపాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## భిక్నూర్ అభివృద్ధికి కాంగ్రెస్ నాయకుల చొరవ

### -షబ్బీర్ అలీ తక్షణ స్పందన



**భిక్నూర్, ఆగస్టు 3 (నినాదం):**
భిక్నూర్ గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అలీని కలిసి వినతిపత్రాలు అందజేశారు. నాయకులు వివరించిన సమస్యలను శ్రద్ధగా విన్న షబ్బీర్ అలీ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడటం విశేషం. భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయగా, షబ్బీర్ అలీ అక్కడే ఉన్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందించి, ప్రతిపాదనను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. అలాగే సిద్ధరామేశ్వర స్వామి దేవాలయం రహదారి వద్ద బ్రిడ్జి పక్కనున్న సర్వీస్ రోడ్డును పునరుద్ధరించాలని నాయకులు కోరగా, షబ్బీర్ అలీ వెంటనే సంబంధిత పీడీతో ఫోన్‌లో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా, షబ్బీర్ అలీ వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యల సుదర్శన్, సిద్ధరామేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ద్యాగాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలసభలో విద్యార్థులతో ముఖాముఖి



**బిక్కనూర్,ఆగస్టు 3(నినాదం):**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాలసభల కార్యక్రమంలో భాగంగా సోమవారం భిక్నూర్ జిల్లా పరిషత్(బాలుర) ఉన్నత పాఠశాలలో బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల పాటింపు, తాగునీటి సౌకర్యం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు ఉన్న సమస్యలను గురించి వారితోనే నేరుగా మాట్లాడి,పరిశీలించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్, ఈఓ మహేష్ గౌడ్, వార్డు సభ్యులు సురేష్ గౌడ్, ఆకుల రవి, సుజాత, సిద్దవ్వ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్లో విద్యార్థిని చితకబాదిన ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలు ?

### -పాఠశాల యాజమాన్యాన్ని తీవ్రంగా మందలించిన తల్లిదండ్రులు, పెద్ద మనుషులు

### -మండలం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంఘటన

**ఇల్లందు,ఆగస్టు 3 (నినాదం ) :**
నాలుగైదు రోజుల క్రితం పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఒక విద్యార్థిని సంబంధిత పాఠశాల యజమాని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాలు ఇద్దరు తీవ్రంగా దం(డ)డించినట్లు తెలిసింది. ఇద్దరు కలిసి దండించిన విషయాన్ని సదరు విద్యార్థి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు పాఠశాల యజమానిని విద్యార్థిని దండించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలని తీవ్రంగా మందలించినట్లు తెలుస్తుంది. అడిగినంత ఫీజులు చెల్లించడం కాకుండా మా పైసలు చెల్లించి మీ హాస్టల్లో వేసి మీతో తన్నులు తినాలా అంటూ సదరు పాఠశాల నిర్వహకున్ని నిలదీశారంట . ఈ క్రమంలో కేసులు సైతం పెట్టేందుకు సిద్ధమవుతుండగా విద్యార్థి గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి మధ్యవర్తిత్వం వహించి సదర్ పాఠశాల యజమానిని,దండించిన ఉపాధ్యాయులను మందలించి వదిలేసినట్లు తెలుస్తుంది. ఈ విషయం పట్టణం,మండలంలో తీవ్ర చర్చనీయ అంశంగా మారింది.

### పోడు భూముల సమస్యలపై

## మంత్రి తుమ్మలకు గిరిజనుల వినతి



**దమ్మపేట, ఆగస్టు 3 (నినాదం):**
గిరిజనుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో సారి తనదైన శైలిలో తక్షణ మే స్పందించారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం దమ్మపేట ప్రాంత గిరిజనులు, అటవీ భూముల సాగుదారులు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ప్రభుత్వం మంజూరు చేసిన గిరిజన పోడు భూముల పట్టాలపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సాంకేతిక మరియు క్షేత్రస్థాయి సమస్యలను వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పట్టాలు చేతికి వచ్చినా అనుభవంలో ఎదురవుతున్న ఇబ్బందులను, అటవీ అధికారుల ఆంక్షలను మంత్రికి వివరిస్తూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల అభ్యర్థనపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికక్కడే సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. వెంటనే ఉన్నతాధికారులైన డిప్యూటీ కలెక్టర్, అలాగే అటవీ శాఖ (ఫారెస్ట్) అధికారులను తన వద్దకు పిలిపించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న పట్టా భూముల సమస్యలను అధికారులకు కూలంకషంగా వివరించారు. రెవెన్యూ మరియు అటవీ శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయి పరిశీలన జరిపి గిరిజనులకు ఎక్కడా అన్యాయం జరగకుండా వెంటనే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని మంత్రి తుమ్మల కఠిన ఆదేశాలు జారీ చేశారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీయూడబ్ల్యూజే, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి
- జిల్లా అధ్యక్షుడు సలీం పాషా
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలి
- గండిపేట్ మండల టియుడబ్ల్యూజే అధ్యక్షుడిగా రాము యాదవ్ ఎన్నిక



**రాజేందర్ నగర్, ఆగస్టు 3 ( నినాదం):** జర్నలిస్టులకు ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టి యు డబ్ల్యు జె, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలీం పాషా అన్నారు. సోమవారం నార్సింగి సర్కిల్ మంచిరేవుల కమ్యూనిటీ హాల్లో టి యు డబ్ల్యు జె, ఐజేయు ఉపాధ్యక్షులు భీమన్న , జాయింట్ సెక్రెటరీ సూర్య నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాజు ఆధ్వర్యంలో గండిపేట్ మండల జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ మండల జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా రాము యాదవ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... జర్నలిస్టు సమస్యల కోసం టి యు డబ్ల్యూజె నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు,జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భీమా పథకం కోసం ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకమును రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రకటన చేస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సలీం పాషా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వారికి ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు వెంటనే కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, పాలకుల దృష్టికి తీసుకురావాలన్నారు. గండిపేట మండల నూతన జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా ఎంపికైన రాము యాదవ్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న పాత్రికేయులు అందరికీ ధన్యవాదములు తెలిపారు. నిత్యం అందుబాటులో ఉంటూ జర్నలిస్టుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల ఆదేశాలను, కార్య క్రమాలను గండిపేట మండలంలో విజయవంతం అయ్యేలా సభ్యులందరం కలిసి సమిష్టిగా పని చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు జి. రాము యాదవ్, ఉపాధ్యక్షులు,గోపాల్,టి. సత్యం గౌడ్, బి.ప్రవీణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్. నరేందర్, కోశాధికారి : పి.నర్సింలు,సంయుక్త కార్యదర్శులుఎ. శివకుమార్,ఎస్. ప్రభాకర్,జి. నరేష్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. విజయ్ కుమార్, ఎన్.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా ఎం విజయ్ ప్రతాప్, దాసరి రవి కుమార్, లక్ష్మి నారాయణ,శ్యామ్ కుమార్, గౌరవ సలహా దారులుగా రాజేందర్ రెడ్డి, రాజు, విష్ణు, సత్యకుమార్, ఎన్నికయ్యారు.

## రైతులను ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

### రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మొగిలిచర్ల సీతారాములు



**మునగాల, ఆగస్టు 3 (నినాదం):** మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో ఇటీవల రైతుల వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ట్రాక్టర్లను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మొగిలిచర్ల సీతారాములు అధికారులను డిమాండ్ చేశారు. గ్రామంలోని రైతులను ఇబ్బందులకు గురిచేయాలనే దురుద్దేశంతో కొందరు కావాలనే వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, ఏవైనా సమస్యలు ఉంటే చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలి గానీ రైతుల ఆస్తులను ధ్వంసం చేయడం సమంజసం కాదన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, నిందితులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, వార్డు సభ్యులు పావని, రైతులు సైదిరెడ్డి, వెంకన్న, పురుషోత్తం, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఎ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



**వెల్దుర్తి, ఆగస్ట్ 3 (నినాదం):**
నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్‌లో నర్సాపూర్ నియోజకవర్గ సర్ - బి ఎల్ ఎ సూపర్వైజర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి , నర్సాపూర్ సర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి పాల్గొని బి ఎల్ ఎ లు, సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గంలో సర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ఈ ప్రక్రియలో కృషి చేసిన ప్రతి బి ఎల్ ఏ, సూపర్వైజర్‌కు అభినందనలు తెలిపారు. అయితే, (షిఫ్ట్ అయిన ఓటర్లు), (మరణించిన ఓటర్లు), (డూప్లికేట్ ఓటర్లు), విషయంలో ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పూర్తిగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ఉండేలా ప్రతి బూత్‌లో బి ఎల్ ఏ లు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రతి వివరాన్ని ధృవీకరించి, భవిష్యత్తులో ఎలాంటి అభ్యంతరాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఏ లు, సూపర్వైజర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిగా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పార్టీ నాయకులు, మండల మరియు పట్టణ అధ్యక్షులు, బి ఎల్ ఏ లు, సూపర్వైజర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలు... తక్షణమే పరిష్కరించాలి

### -కలెక్టరేట్ ఎదుట డిహెచ్‌పిఎస్ ధర్నా



**జవహర్ నగర్, ఆగస్టు 3 ( నినాదం):** దళితులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దళిత పోరాట సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి సభ్యులు చిలుముల మల్లేశం మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపును పూర్తిస్థాయిలో చేపట్టకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ అభ్యాస హస్తం పథకం కింద దళితులకు అందజేస్తామన్న రూ.12 లక్షల ఆర్థిక సాయాన్ని తక్షణమే విడుదల చేయాలని, ప్రతి దళిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలనీ ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు భూమిపై హక్కులు కల్పించాలనీ రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనీ గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే బంద్ చేయించాలనీ ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించకపోతే రాబోయే రోజుల్లో చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి,డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు ఆనందరావు, అశోక్, సోమన్న, నాచారం మండల అధ్యక్షురాలు శోభ, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కృపాకర్, రాములు, రేణుక, యాదమ్మ, యాకమ్మ, జయమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది విగ్రహానికి భూమిపూజ

### -నల్లబెల్లిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కార్యక్రమం

### -గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం



**నల్లబెల్లి,ఆగస్టు 3 (నినాదం):**
మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి జ్ఞాపకార్థం నల్లబెల్లి మండల కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. విగ్రహ ఏర్పాటుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజలతో మమేకమై పనిచేసిన ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన సేవలను భావితరాలకు గుర్తుండేలా చేయాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అఖిలపక్షం ఒకే వేదికపైకి వచ్చి ఈ నిర్ణయం తీసుకోవడం ప్రజల్లో ఆయనపై ఉన్న అభిమానానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణిమాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచి ఉద్యమ స్ఫూర్తిని చాటిన పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఏర్పాటు అనంతరం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజల ప్రేమాభిమానాలు సంపాదించిన నాయకుడి మరణం నర్సంపేట ప్రాంతానికి తీరని లోటని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం అభినంద నీయమని, ఈ నిర్ణయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. భూమిపూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులు



**నర్సంపేట, ఆగస్టు 03(నినాదం):**
తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో సోమవారం నల్లబెల్లి మండలంలోని వారి స్వగృహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మరియు బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ పరామర్శించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజాసేవ, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన కృషిని వారు స్మరించుకున్నారు.

## విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటాం

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. శ్రీనివాస రావు
- చినపాపయ్య, సర్పంచ్ రాయపాడు గ్రామపంచాయతీ





**ఆళ్ళపల్లి, ఆగస్టు 3 (నినాదం):**
విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గ్రామ పంచాయతీ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున గ్రామపంచాయతీ మరియు స్థానిక అధికారులు అన్ని విధాలా ఆదుకుంటారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు గ్రామ సర్పంచ్ చిన పాపయ్య హామీ ఇచ్చారు. శనివారం విధి నిర్వహణలో పంచాయతీ కార్మికుడు అకాల మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్, మండల స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి పరామర్శించారు.

**అంత్యక్రియలకు తక్షణ సహాయం**

మృతుని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం గ్రామ పంచాయతీ తరఫున 10,000/-ల నగదును సర్పంచ్ చిన పాపయ్య బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ శుభ్రత కోసం నిరంతరం శ్రమించిన కార్మికుని సేవలు మరువలేనివని, వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని, గ్రామపం చాయతీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని తెలిపారు.

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకం వర్తింపు....**

మృతుని కుటుంబ అత్యవసర అవసరాల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ?20,000/- ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు. మృతుడి పేరు మీద భూమి పట్టా ఉన్నందున, ఆ కుటుంబానికి 'రైతు బీమా' పథకం వర్తింపజేస్తామని అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యులు తగిన పత్రాలను సేకరించి సమర్పిస్తే, సాధ్యమైనంత త్వరగా బీమా పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆపద సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ ఇంటికి వచ్చి పరామర్శించి, ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం పట్ల మృతుని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మంగళవారం, తెలంగాణ
4 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## గొందిగూడెం గ్రామపంచాయతీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ: సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి**



**అశ్వాపురం ఆగస్టు3(నినాదం):** మండల పరిధిలోని ,గొందిగూడెం గ్రామపంచాయతీలో ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి పాల్గొని తల్లిపాల ప్రాధాన్యతపై బాలింతలకు అవగాహన కల్పించారు. పుట్టిన శిశువుకు జననం జరిగిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు. ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలంలో బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పోషకాహారం తీసుకుంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు ఐరన్ సిరప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు, అంగన్‌వాడీ టీచర్లు హేమలత, కళ్యాణి, శారద, అంగన్‌వాడీ ఆయాలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల యువకుడికి జిల్లా స్థాయి బాధ్యత

**గ్రామానికి గర్వకారణమంటూ అభినందించిన స్థానికులు**



**మెట్‌పల్లి, ఆగస్టు 3 (నినాదం):** మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన అంగరి జీవన్ రాజ్ జగిత్యాల జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. సోమవారం గ్రామస్థులు, అభిమానులు, స్నేహితులు మిఠాయిలు పంచుకుని ఆయనకు అభినందనలు తెలియజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అంగరి జీవన్ రాజ్ జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వ్యక్తి జిల్లా స్థాయి బాధ్యతలు చేపట్టడం సంతోషకర విషయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలతో పాటు సంఘం అధ్యక్షుడిగా కూడా సభ్యుల సంక్షేమం కోసం సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సహచరుల విశ్వాసంతో ఆయన ఈ బాధ్యతకు ఎన్నిక కావడం అభినందనీయమని తెలిపారు. జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన అంగరి జీవన్ రాజ్‌కు ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, పోలీసు శాఖ సహచరులు, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించి పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం

**సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్**



**తొగుట ఆగస్టు 3(నినాదం):** గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నామని వెంకట్రావుపేట సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ తెలిపారు. ఆమె అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామంలోని పలు సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ అందుంచారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ శ్రీమతి బండారు కవిత స్వామి గౌడ్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట సిబ్బందికి పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, పోషక విలువలు కలిగిన రుచికరమైన మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

## హమాలీల రక్షణకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సీఐటీయూ



**దమ్మపేట, ఆగస్టు 3(నినాదం):** హమాలీల రక్షణ కోసం వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 50 ఏళ్లు దాటిన ప్రతి కార్మికుడికి జీవన భృతిగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. సోమవారం దమ్మపేటలోని బజార్ ముఠా హమాలీల అడ్డా వద్ద కార్మికులతో కలిసి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. నిత్యవసర సరుకులు, ఎరువుల ఎగుమతి, దిగుమతుల్లో అహర్నిశలు శ్రమిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్న హమాలీల సమస్యలను పాలకులు పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు ఎలాంటి బీమా రక్షణ లేకపోవడం దారుణమన్నారు. మార్కెట్‌లో విద్యా, వైద్య ఖర్చులు, నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా.. హమాలీల రెక్కల కష్టానికి తగ్గ కూలి రేట్లు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించి హమాలీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 10న చేపట్టబోయే 'జైలు భరో' కార్యక్రమాన్ని కార్మికులంతా కదంతొక్కి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం హమాలీలంతా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు కొర్రాజులు, రాఘవయ్య, లక్ష్మీనారాయణ, రాము, శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కమిటీల్లో

# టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు**

**ఇది మా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుల విజయం**

**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**వరంగల్ , ఆగస్టు 03 (నినాదం ) :** రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మీడియా అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటు విషయంలో జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని హైకోర్టు స్పష్టం చేసింది. అన్ని అర్హతలున్న టీడబ్ల్యూజేఎఫ్ కు అక్రిడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసే సమయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం ఇవ్వకుండా వ్యవహరించడాన్ని సవాల్ చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు దాఖలైన రిట్ పిటిషన్‌పై గత ఆరు నెలలుగా పలుమార్లు విచారణ జరిగింది. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ కార్యాలయ న్యాయవాదులు, పిటిషనర్ తరపున న్యాయవాదులు తమ వాదనలు కోర్టు ముందు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, మీడియా అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటు విధానం, జర్నలిస్టు సంఘాల ప్రాతినిధ్యానికి సంబంధించిన నిబంధనలను పరిశీలించిన అనంతరం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహినుద్దీన్‌ల ధర్మాసనం సోమవారం తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ తీర్పుతో రాష్ట్రంలోని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు అధికారిక ప్రాతినిధ్యం లభించే మార్గం సుగమమైంది. జర్నలిస్టు సంఘాల మధ్య సమాన అవకాశాలు, పారదర్శకత, న్యాయబద్ధమైన ప్రాతినిధ్యానికి ఈ తీర్పు దోహదపడుతుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైకోర్టు తీర్పును తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. జర్నలిస్టుల హక్కులు, గౌరవం, సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్న తమ పోరాటానికి ఇది న్యాయపరమైన విజయమని పేర్కొంది. ఈ తీర్పును వెంటనే అమలు చేసి, అన్ని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంఘం నాయకులు కోరారు. ఈ తీర్పు భవిష్యత్తులో మీడియా అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటులో అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాధాన్యం కల్పించేలా మార్గదర్శకంగా నిలుస్తుందని జర్నలిస్టు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. న్యాయం, ధర్మం తమవైపు ఉందని, హైకోర్టు ఇచ్చిన తీర్పు తమ సంఘం సభ్యుల విజయం అని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు.

**జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ఒక చారిత్రాత్మక మైలురాయి:**

**టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ మల్లేష్**

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ )కు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణమైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య కి నా హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.
యూనియన్‌కు న్యాయం జరగాలని సంకల్పించి, ప్రభుత్వంతో న్యాయపరంగా పోరాడుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, అనేక నెలల పాటు న్యాయపోరాటం సాగించి ఈ చారిత్రాత్మక తీర్పును సాధించడం నిజంగా ప్రశంసనీయం. ఇది కేవలం ఒక యూనియన్ విజయం మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి శ్రమజీవి జర్నలిస్టు గౌరవాన్ని నిలబెట్టిన విజయం. ఈ తీర్పుతో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు ప్రభుత్వ గుర్తింపు మరింత బలపడడమే కాకుండా, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల సమస్యలను సమర్థవంతంగా వినిపించే అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఈ న్యాయపోరాటంలో భాగస్వాములైన న్యాయవాదులకు, యూనియన్ రాష్ట్రనాయకత్వానికి, జిల్లా నాయకులకు, సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ఇదే స్ఫూర్తితో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

**బద్లావ్ జరూరీ హై" పోస్టర్ ఆవిష్కరణ..**

## ప్రజా చైతన్య యాత్రలకు సీపీఐ పిలుపు

**ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే మార్గం: కమటం వెంకటేశ్వరరావు**




**అశ్వాపురం, ఆగస్టు 3 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో "బద్లావ్ జరూరీ హై – మార్పు కావాలి" అనే నినాదంతో ఆగస్టు 6 నుంచి 12 వరకు నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రలు, అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే "చలో ఢిల్లీ" మహా ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను అశ్వాపురంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఐక్యంగా నిరసించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే సరైన మార్గమని పేర్కొన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సీతారామ--సీతమ్మధార ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని, బీటీపీఎస్, సీతారామ ప్రాజెక్టు, కేటీపీఎస్‌తో పాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణాల వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆగస్టు 6 నుంచి 12 వరకు నిర్వహించే ప్రజా చైతన్య యాత్రలను, అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షుడు జక్కుల రామచంద్రరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు మేలపుర సురేందర్ రెడ్డి, దండి నాగేష్, రెడ్డిబోయిన వెంకన్న, మద్ది వెంకటరెడ్డి, చింతల రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## దళితులను కించపరిచే చర్యలను సహించం:

**అశ్వాపురం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు**



**అశ్వాపురం, ఆగస్టు 3(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రెముచ్చు వెంకట రమణ, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చల్లా రాజేష్, ఉప సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండలంలో గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూపులు, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా దళితులపై జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలు, అవమానకర ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. అధికార మదంతో కొందరు అధికార పార్టీ నాయకులు దళితులను కించపరిచే విధంగా వ్యవహరించడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు సమాజంలో అశాంతికి దారితీయడమే కాకుండా దళితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, అవసరమైతే ఎస్సీ--ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం జరిగే వరకు చట్టపరంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, అధికారం అండగా ఉందనే భావనతో దళితులను కించపరిచే వారిపై ప్రజాస్వామ్య, చట్టబద్ధ మార్గాల్లో గట్టిగా పోరాడుతామని హెచ్చరించారు. భవిష్యత్తులో దళితులపై వ్యక్తిగతంగా లేదా కుటుంబ సభ్యులను ఉద్దేశించి ఎలాంటి దూషణలు చేసినా సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎస్సీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండాలలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్ పర్యటన

**తండాలోని రోడ్లు, లింక్ రోడ్లను పరిశీలించిన జూనియర్ కమిషనర్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం):** పగిలిన, గుంతలు పడిన రోడ్లకు వెంటనే అంచనాలు (ఎస్టిమేట్లు) సిద్ధం చేసి త్వరగా పూర్తి చేయాలని, తక్షణమే నిధులు మంజూరు చేయిస్తామని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. గ్రేవ్ యార్డ్ సౌకర్యాలు శ్మశాన వాటికలో రోడ్డు, తాగునీటి వసతి, వెయిటింగ్ హాల్, స్నానపు గదులు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ సమస్య డ్రైనేజీ నీటి అవుట్లెట్ కు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీ పనులు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా రోడ్లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందిని వివరించి, వెంటనే బస్తీ రోడ్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లింక్ రోడ్డు మంజూరు హెచ్ఎంటీ మీదుగా తాండా-1 సర్వీస్ రోడ్డు వరకు కొత్త లింక్ రోడ్డును మంజూరు చేయాలని కోరగా, స్పందించిన కమిషనర్ సమస్య ఉన్న రోడ్లకు తక్షణమే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గండిమైసమ్మ చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు రోడ్డు వైండింగ్, గుంతల పూడికతెర (పాటుల్స్ ఫిల్లింగ్) ఫుట్పాత్ మరమ్మతుల కోసం వెంటనే ప్రపోజల్స్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఇంజనీర్ పాపమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్, స్థానిక మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, ట్రాఫిక్ ఎస్ఐ, హెచ్ఎంటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ జిల్లా సెక్రటరీగా డా. పోతారాజు ప్రశాంత్ ఎన్నిక



**నర్సంపేట, ఆగస్టు 03(నినాదం):** నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామానికి చెందిన పోతారాజు దేవేంద్ర చేరాలు కుమారుడు డా. పోతారాజు ప్రశాంత్ భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యునిగా విధులు నిర్వహిస్తూ సేవాభావంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రివర్ సైడ్ రోటరీ క్లబ్ జిల్లా సెక్రటరీగా ఆదివారం ఎన్నిక కావడం దాసరిపల్లి గ్రామంతో పాటు నర్సంపేట ప్రాంతానికి గర్వకారణమైంది. డా. ప్రశాంత్ ప్రభుత్వవైద్యునిగా పేద, నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారు. రోగుల పట్ల మానవత్వం, సేవా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ రోటరీ క్లబ్ ద్వారా విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాలకు విశేష కృషి చేస్తున్నారు. – యువ వైద్యులకు ఆదర్శంగా నిలుస్తూ వైద్య వృత్తి గౌరవాన్ని పెంచేలా కృషి చేస్తున్నారు. రోటరీ క్లబ్ జిల్లా సెక్రటరీగా ఎన్నికైన డా. పోతారాజు ప్రశాంత్‌కు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, బంధువులు మరియు దాసరిపల్లి గ్రామస్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## బుగ్గారం జీపీ నిధుల దుర్వినియోగంపై లోకాయుక్తకు ఫిర్యాదు



**బుగ్గారం/జగిత్యాల, ఆగష్టు 3,(నినాదం ):** బుగ్గారం గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం, అధికారుల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చుక్క గంగారెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ లోకాయుక్తను ఆశ్రయించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, బుగ్గారం జీపీ వ్యవహారాన్ని సీఐడీ, విజిలెన్స్ లేదా ఏసీబీకి అప్పగించి విచారణ జరిపించాలని ఫిర్యాదులో కోరారు. నిధుల దుర్వినియోగంపై గతంలో లోకాయుక్త ఇచ్చిన ఆదేశాల అమలుపై కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పంచాయతీ మాజీ కార్యదర్శి మహబూబ్ పాషా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై అనుమానాలు ఉన్నందున, దీనిపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జిల్లా కలెక్టర్ పంపిన నివేదికపై తన అభ్యంతరాలను కూడా లోకాయుక్తకు లిఖితపూర్వకంగా సమర్పించినట్లు చుక్క గంగారెడ్డి తెలిపారు.



మంగళవారం। తెలంగాణ
4 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఎయిడ్స్ నివారణపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 3 (నినాదం ):** హెచ్ ఐ వి ఎయిడ్స్ నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎయిడ్స్ నివారణ, నియంత్రణ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాపించేందుకు అవకాశాలున్న అన్నిచోట్ల విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై హెచ్ఐవి ఎయిడ్స్ విస్తరించేందుకు అవకాశం ఉన్న టోల్ ప్లాజాలు, దాబాలు,హోటళ్లను గుర్తించి సెక్స్ వర్కర్లకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో కళాజాత బృందాల ద్వారా ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని ,అలాగే డ్రగ్స్ మత్తుమందుల వల్ల ఒకరి నుండి మరొకరికి ఎయిడ్స్ వ్యాపించే అవకాశం ఉన్నందున సంక్షేమ శాఖ సహకారంతో మత్తు మందులకు బానిస అయిన వారిని గుర్తించి వారికి ఎయిడ్స్ సోకకుండా ముందు జాగ్రత్తగా అవగాహన కల్పించాలని చెప్పారు. డెంగ్యూ, మలేరియా వచ్చేందుకు అవకాశాలు ఉన్నచోట, ఫ్యాక్టరీలు, కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో, బహుళ కార్మికులు ఉన్నచోట లక్ష్యాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు ఈ నెల 12 నుండి 18 వరకు ప్రచారకార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూలు రూపొందించడం జరిగిందని, నూటికి నూరు శాతం అన్ని వర్గాల ప్రజలకు ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. అవసరమైతే షెడ్యూల్ను మార్చి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ కేసులు ఎక్కువగా నమోదవుతున్న మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో స్థానిక మున్సిపల్ కమిషనర్ల సహకారంతో అవగాహన శిబిరాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, మిర్యాలగూడ, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాల నుండి హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడిన వారి వివరాలు సేకరించాలని, అవసరమైతే వారి నుండి ఎలాంటి ఎయిడ్స్ కేసులు తాము గుర్తించలేదని ధ్రువపత్రాలు సేకరించాలని ఆదేశించారు. ఈ నెల 7 లోగా వివరాలన్నీటిని ధ్రువపత్రాలతో సహా తనకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హోర్డింగులు ,డిజిటల్ స్క్రీన్ లలో ఈ నెల 10 నుండి 18 వరకు ఎయిడ్స్ అవగాహనకు సంబంధించి డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాల్సిందిగా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ జిల్లాలో 5176 హెచ్ఐవి ఎయిడ్స్ పాజిటివ్ కేసులు నమోదైనట్లు తెలిపారు.
వీరందరికీ రెగ్యులర్ చికిత్స అందించడం జరుగుతున్నదని, 2540 మంది ఆసరా పెన్షన్లు పొందుతు న్నారని, 3062 దరఖాస్తులను పెన్షన్ల కోసం ప్రతిపాదించినట్లు వెల్లడించారుస్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాతృ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం అధికారి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నీటి వసతి ఉన్నంతవరకే పంటలను వేసుకోవాలి

### నీటి వసతి లేని చోట ఆరుతడి పంటలు పండించాలి

### మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ



**మునుగోడు, ఆగస్టు 3 (నినాదం):** మునుగోడు మండలంలో పరిధిలోని వివిధ గ్రామాలలో మరియు మండల కేంద్రంలోని ఉన్న డీలర్ షాపులను సోమవారం తనిఖీ చేశారు మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ. అలాగే రావి గూడెం గ్రామానికి చెందిన, బీసం పరమేష్ రైతు పొలాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధిక మొత్తంలో యూరియా తీసుకుని నిలువ చేసుకోవడం లాంటివి చేయకూడని అన్నారు. దానివల్ల నిజంగా అవసరం ఉన్న రైతులకి అందుబాటులోకి రాకుండా పోతుందని తెలియజేశారు. ఎరువులు, పురుగు మందులను అధిక మోతాదులో వాడకుండా అవసరం ఉన్నంత మేరనే వాడుకోవాలని తెలియజేశారు. అలాగే నీటి వసతి ఉన్నంతవరకే పంటలను వేసుకోవాలని తెలియజేశారు. నీటి వసతి లేనిచోట ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, మినుములు, నువ్వులు, కుసుమలు, ఆముదం, చిరు ధాన్యాలు లాంటి పంటలను వేసుకోవాలని తెలియజేశారు. ఇప్పుడు బోర్లు పోస్తున్నాయి కదా అని చెప్పి అధిక ఎకరాలలో వరి పంట వేసి ఆ తర్వాత ఎల్నినో ప్రభావం వలన వర్షాలు పడకపోతే రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలియజేశారు. అందుకే పంట మార్పిడి చేసుకొని వరి పొలాలలో ఇతర పంటలను వేసుకోవాలని సూచించారు. వరిలో నాట్లు వేసుకునే ముందు నారు కొనులు తుంచి నాటుకోవడం వలన కాండం తొలిచేపురుగు ఒక ఉధృతిని తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, రావి గూడెం సర్పంచ్ వరికుప్పల భువనేశ్వరి విజయ్ కుమార్, ఏఈఓ లు నేతాజీ, రమేష్ మరియు రైతులు బీసం పరమేష్, బీసం స్వామి పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

### డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులతోనే సాధ్యం

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో అవగాహన

### ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి



**రాజేంద్రనగర్, ఆగస్టు 3 (నినాదం):** ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరమైతేనే ఉన్నత శిఖరాలకు చేరుకొని ఉన్నత లక్ష్యాలు సాధిస్తారని ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. సోమవారం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ తెలంగాణ ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడితే బంగారు జీవితం నాశనం అవుతుందన్నారు. జీవితాలను నాశనం చేసే ఒక మహమ్మారి అని దానిని అదిలోనే తుంచి వేయాలన్నారు. డ్రగ్స్ లేని సమాజం విద్యార్థులతోనే సాధ్యమని, మీ చుట్టు ప్రక్కల కాని, మీ ప్రాంతంలో కాని డ్రగ్స్ వాడినట్లు అనుమానం వస్తే 1908 నంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. కొన్నె దేవేందర్ మాట్లాడుతూ మీరు ఒక గొప్ప ఆశయం పెట్టుకొని ముందుకు పోవాలని, డ్రగ్స్, ర్యాగింగ్ కు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్-ఫ్రీ తెలంగాణ, డ్రగ్-ఫ్రీ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం నేను సైతం ముందుంటానని ప్రతిజ్ఞ చేపించారు. డ్రగ్స్ వాడితే జరిగే అనర్థాలపై మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం అక్షయ్, అన్సారీ, విక్రమ్, వంశీకృష్ణ, కోమటి రమేష్ బాబు, రాగి స్వప్న, రాజమ్మద్, రాజేష్ బత్తిని, గిరి పోతరాజు, వేణు, ప్రిన్సిపాల్ అరుణ కుమారి, మొబైల్ వ్యాన్ టీం హెడ్ కానిస్టేబుల్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీకి నిధుల మంజూరు



**తొర్రూరు, ఆగస్టు 3 (నినాదం):** మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులుమంజూరు చేయడం హర్షనీయమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలందుర్గేష్ ముదిరాజ్,మత్స్యశాఖ జిల్లా ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ లుఅన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వాకిటిశ్రీహరి కృషితో ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి గాను రూ. 116 కోట్లు మంజూరు చేయడం గర్వకారణం అని తెలిపారు. చేప పిల్లల పెంపకంతో మత్స్య కారులుఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. జిల్లాలో 1240 చెరువులు,210 సహకార సంఘాలు, దానిలో 15,600 సభ్యులు ఉన్నారని గుర్తు చేశారు. 35-40ఎంఎం సైజు ఉన్నవి రెండు కోట్లు, 85-100 ఎంఎం సైజు ఉన్నవి 2.12 కోట్ల చేపపిల్లలు జిల్లాలోని చెరువుల్లో వదులుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంమత్స్య కారులకు అండగా నిలుస్తుందని, మత్స్యకారులకు రూ. 5 లక్షల ప్రమాదబీమా అంది స్తుందని గుర్తు చేశారు. చేప పిల్లల పంపిణీకి నిధులు విడుదలచేయడానికి కృషిచేసిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్‌ముదిరాజ్,జిల్లా నాయకులు పంజా వెంకన్న, మారబోయిన వెంకటేశ్వర్లు, బీసుమల్లేశం,శీలం సత్యనారాయణ, గంగరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 6న టీఆర్ఎస్ సంకల్ప సభ




**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 3(నినాదం):** హైదరాబాద్‌లోని సురభి నగర్ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 6న ఉదయం 10 గంటలకు టీఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో "సామాజిక న్యాయ తెలంగాణ - సంకల్ప సభ" నిర్వహించనున్నట్లు కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ నంగునూరి రవీందర్ గుప్తా తెలిపారు. సామాజిక న్యాయం, యువత సాధికారత, వెనుకబడిన వర్గాల అభివృద్ధి, రాష్ట్ర హక్కుల పరిరక్షణ అంశాలపై చర్చ జరగనుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## భూ సరిహద్దుల నిర్ధారణకు సాధారణ నోటీసు జారీ

### తిమ్మాపూర్‌తో పాటు ఏడు గ్రామాల్లో డీమార్కేషన్ సర్వే ప్రారంభం

### -భూ యజమానులు, రైతులు సహకరించాలి: దుబ్బాక తహసీల్దార్ మోతి నాయక్



**దుబ్బాక, ఆగస్టు 3 (నినాదం):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ గ్రామంతో పాటు మరో ఆరు గ్రామాల్లో భూ కమతాల సరిహద్దుల (డీమార్కేషన్) నిర్ధారణ ప్రక్రియను తెలంగాణ సర్వే సరిహద్దుల చట్టం--1923 నిబంధనల ప్రకారం చేపట్టనున్నట్లు దుబ్బాక తహసీల్దార్ మోతి నాయక్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత భూ యజమానులు, గ్రామ అధికారులకు సాధారణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ, సర్వే కార్యక్రమం పూర్తిగా చట్టబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. భూముల అసలు సరిహద్దులను గుర్తించి శాశ్వతంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే భూ వివాదాలను నివారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ రైతులు, భూ యజమానులు సర్వే అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ప్రతి భూ కమతానికి సంబంధించిన సరిహద్దులను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితంగా నిర్ణయించడం ద్వారా రైతులకు శాశ్వత ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అపోహలు, వివాదాలకు తావు లేకుండా అధికారులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సర్వే సరిహద్దుల చట్టం--1923 ప్రకారం సర్వే నిర్వహించే సమయంలో సంబంధిత భూ యజమానులు, ఆసక్తిగల పక్షాలు తమ భూముల వద్ద తప్పనిసరిగా హాజరై, పట్టాదారు పాస్‌బుక్, భూ రికార్డులు, ఇతర సంబంధిత పత్రాలతో అధికారులకు సహకరించాలని రెవెన్యూ అధికారులు సూచించారు. ఎవరైనా హాజరు కాకపోతే చట్టపరమైన నిబంధనల ప్రకారమే సర్వే ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. సర్వే పనులకు సంబంధించిన సాధారణ నోటీసులను దుబ్బాక తహసీల్దార్ కార్యాలయం, సిద్దిపేట సహాయ సంచాలకులు (సర్వే భూమి రికార్డులు) కార్యాలయం, సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ డీమార్కేషన్ సర్వే కార్యక్రమం తిమ్మాపూర్ (గ్రామ సం. 121), అప్పనపల్లి (123), పెద్ద గుండవెల్లి (124), ధర్మారం (53), తోర్నాల (19), కొండాపూర్ (110), గుడికందుల (112) గ్రామాలకు వర్తిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోర్నాల గ్రామ సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, పద్మనాంపల్లి గ్రామ సర్పంచ్ వేముల అరుణ రాజేశం, సర్వేయర్ ప్రవీణ్ కుమార్, జీపీవో స్వామి, రెవెన్యూ సిబ్బంది, ఉపసర్పంచ్‌లు, పాలకమండలి సభ్యులు, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొగారలగుప్ప పాఠశాలలో బోనాల సంబరాలు

### పాల్గొన్న సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

### సాంప్రదాయ వస్త్రాల్లో చిన్నారుల ప్రదర్శన





**ములకలపల్లి , ఆగస్టు 03 (నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం లో మొగారలగుప్ప ప్రాథమిక పాఠశాలలో బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మూకమామిడి పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి అందరిని ఆకట్టుకున్నారు. బాలికలు తలపై కలశాలను పెట్టుకుని, పసుపు,కుంకు,వేపాకులతో అలంకరించి బోనాలు సమర్పిం చారు. కొంత మంది చిన్నారులు దేవతా వేషాలు వేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బాలురు డప్పు,తాళాలతో పాటలు పాడుతూ కార్యక్రమానికి శోభ తెచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను పాఠశాలలో ఇలా జరపడం చాలా మంచి విషయం. చిన్న వయసు నుండే పిల్లలకు మన ఆచారాల గురించి తెలియజేయాలి అని తెలిపారు. ఉపాధ్యా యులు,విద్యా ర్థులు చూపిన భక్తి,క్రమశిక్షణ అభినందనీయం అని అన్నారు. పాఠశాల అభివృద్ధికి పంచాయతీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులందరికి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప భవాని,ఉపాధ్యాయులు బాబూలాల్ అంగన్వాడీ టీచర్స్ రమాదేవి,వసంత విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఆగస్టు 3 (నినాదం):** మల్కాజిగిరి నియోజకవర్గంలోని మౌలాలిలో ఉన్న హిందుస్థాన్ కోకా-కోలా సంస్థను సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థకు చెందిన కార్మికులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి తమ ఉద్యోగ భద్రత, వేతనాలు, కార్మిక సంక్షేమానికి సంబంధించిన పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులు వివరించిన సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా ఆలకించి, వాటి పరిష్కారం కోసం సంస్థ యాజమాన్యంతో వెంటనే చర్చించి తగిన చర్యలు చేపట్టేలా కృషి చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమ పరిరక్షణ విషయంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు సెమీ స్కిల్డ్ కార్మికులకు వారి పనికి తగిన వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల 26 పని దినాలు కల్పించాలని, సెకండ్ ట్రిప్ కూలీతో పాటు ఇతర భత్యాలను పెంచాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై సంస్థ యాజమాన్యంతో సానుకూలంగా చర్చించి, కార్మికులకు న్యాయం జరిగేలా అన్ని విధాలుగా కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని, సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ కోకా-కోలా కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ శంకర్ బాబు, మేనేజర్ జీవీకే చౌదరి, కాంట్రాక్టర్లు హఖీల్, కిషోర్ రెడ్డి, కార్మిక సంఘం అధ్యక్షులు దామోదర్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, మురుగేష్, అమినుద్దీన్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, భాగ్యానందరావు, డోలి రమేష్, మారుతి ప్రసాద్, పవన్, దినేష్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ విజయవంతం చేయండి

### టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ బేగరి రాజు,

### అలిండియా అంబేద్కర్ యువజన సంఘం నుంచి

### టిఆర్ఎస్ పార్టీలో మల్లెపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ చేరిక.



**చేవెళ్ళ ఆగస్టు 03( నినాదం):** టిఆర్ఎస్ పార్టీ పంచ జన్య విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, సిద్ధాంతాలు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు సోమవారం నాడు మొయినాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ సామాజిక న్యాయం తెలంగాణ రక్షణ సేన తోనే సాధ్యపడుతుందని అన్నారు, విద్యా, వైద్యం, ఉపాధి, వ్యవసాయం సామాజిక న్యాయం, ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదని కవితమ్మ తో సాధ్యపడిందని అన్నారు ఈనెల ఆగస్టు 6వ తేదీన సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక టిఆర్ఎస్ ఉండబోతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్ ప్రజాపతి మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ షాబాద్ మండల ఇంచార్జ్ నవీన్, టిఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల ఇన్చార్జ్ కరుణాకర్, టిఆర్ఎస్ గండిపేట్ మున్సిపాలిటీ ఇంచార్జ్ గులాం అసాద్ అలీఖాన్, టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కుమ్మరి పవన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మైనార్టీ నాయకులు యూనిస్, నాగారం కృష్ణ యాదవ్, శివ, చందు, తదితరులు పాల్గొన్నారు..

## దరఖాస్తులు రాస్తూ....

## ధర్మారంలో అక్రమ వసూళ్లు.



**ధర్మారం ఆగస్టు 3 (నినాదం) :** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయలల్లో వివిధ రకాలైన పనుల నిమిత్తం ఆయా గ్రామాల నుండి వచ్చే నిరక్షరాశులను ఆసరాగా చేసుకుని కొంతమంది దరఖాస్తులు రాస్తూ అధిక మొత్తంలో అమాయకుల నుండి దండుకుంటున్న విషయం ఈరోజు మండల తాసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ దృష్టికి రాగా వెంటనే డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ కుమార్ తో కలిసి దరఖాస్తులు రాసే వారి వివరాలు సేకరిస్తూ వారికి హెచ్చరికలు జారీ చేశాడు. ఒక్కొక్క ఫిర్యాదు దారుని నుండి 100 నుండి 500 వరకు వసూలు చేస్తున్నారని ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలని వారిని హెచ్చరించారు. అలాగే జిరాక్స్ సెంటర్ల వారిని మీసేవ కేంద్రాల వారిని కూడా హెచ్చరించారు. వారి వారి యూనియన్ల రేట్లను అనుసరించి పైసలు తీసుకోవాలని కానీ అధిక మొత్తంలో వసూలు చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శివ కోటేశ్వర్ మరియు నవీన్ రావు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన

## డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి!



**దమ్మపేట, ఆగస్టు 3(నినాదం):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను డిప్యూటీ కలెక్టర్, ప్రస్తుతం దమ్మపేట మండల ఇన్చార్జ్ రెవెన్యూ అధికారి (తహశీల్దార్) గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మద్దినేని మురళి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల ఇన్చార్జ్ బాధ్యతలు స్వీకరించిన మురళి ని మంత్రి తుమ్మల ప్రత్యేకంగా తన అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక రెవెన్యూ మరియు పాలనాపరమైన అంశాలపై చర్చించారు. దమ్మపేట మండల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా భూసంబంధిత మరియు రెవెన్యూ అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వేగంగా పరిష్కరించే విధంగా చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అధికారులు నిరంతరం శ్రమిస్తూ, స్థానిక ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి ను ఆదేశించారు.

## సౌత్ ఇండియా కరాటే పోటీలో

## శ్రీ నలంద విద్యార్థుల విజయకేతనం



**తొర్రూరు, ఆగస్టు 3(నినాదం):** ఖమ్మంలో ఆగస్టు 02న జరిగిన సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్ పోటీలలో తొర్రూరు పట్టణంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచినవిద్యా ర్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ అభినందిం చారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతోఅవసరమని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే... ఉజ్వలభవిష్యత్తు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు క్రిడలో మంచిప్రతిభ కనబరిచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ప్రతిభ కనబరిచిన వారిలో శివ సాత్విక్ (బ్లాక్ బెల్ట్ 14వ సంవత్సరం విభాగంలో గోల్డ్‌మెడల్), విష్ణు తేజ్ (12వ సంవత్సరం ఎల్లో బెల్ట్ బ్రాంచ్ మోడల్),రిషితేజ్ (10వ సంవత్సరం విభాగంలో గోల్డ్ మెడల్), విరాట్ (13వ సంవత్సరంవిభాగంలో గ్రీన్ బెల్ట్ సిల్వర్ మోడల్) ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలచైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్,జెడ్ఏసీ శివ, ప్రైమరీ కోఆర్డినేటర్ రజిని, ప్రీ ప్రైమరీకోఆర్డినేటర్‌సుధారాణి, అకాడమిక్ డీన్ వీరన్న, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు, పీఈటీ లు, ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

మంగళవారం । తెలంగాణ
4 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పెద్ది సేవలు చిరస్మరణీయం

కుటుంబ సభ్యులను పరామర్శించిన
మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు



**నల్లబెల్లి, ఆగస్టు 3 (నినాదం):** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతితో నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలు ప్రజానాయకుడిని కోల్పోయాయని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం ఆయన వారి నివాసంలోప రామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మోహన్‌రావు, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగాగుర్తుండిపోతారని పేర్కొన్నారు. రాజకీయాలు వేర్వేరైనా ప్రజాసేవే ప్రతి నాయకుడి పరమావధి అని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ప్రజానాయకుడిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన అందించిన సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన గరికపాటి మోహన్‌రావు, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆకాంక్షించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణ ప్రతాప్‌రెడ్డి, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు, నియోజకవర్గ నాయకుడు పుల్లారావు, మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్, మండల పార్టీ నాయకులు పాల్గొని పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగానివాళులర్పించారు.



## 23న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహణ

సన్నాహక సమావేశంలో కమిటీ నిర్ణయం



**కోదాడ ఆగస్టు 3 (నినాదం):** కోదాడ పట్టణంలో ఈ నెల 23న శ్రావణమాసం రెండో ఆదివారం సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ, రైతు కమిటీ సభ్యులు, పట్టణ పెద్దల సమక్షంలో సన్నాహక సమావేశం నిర్వహించి ఉత్సవ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, పట్టుచీరలు సమర్పిస్తూ తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని కోరారు. ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పండుగ నిర్వహణలో ప్రతి ఒక్కరూ సహకరించి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, రైతు కమిటీ ప్రతినిధులు, పట్టణ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ...



**మోటకొండూరు: ఆగస్టు 03(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో మోటకొండూరు మండలంలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్షకు సిద్ధమవుతున్న 8వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి కోలా వెంకటేష్ ఆర్థిక సహకారంతో సమకూరిన ఈ స్టడీ మెటీరియల్‌ను ఆయన తండ్రి కోలా చంద్రమౌళి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధి కోసం గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని అన్నారు. ఇటీవలే కోలా వెంకటేష్ విద్యార్థులందరికి గుర్తింపు కార్డులు (ఐడెంటిటీ కార్డులు) అందించగా, ఇప్పుడు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను అందించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ సమకూర్చేందుకు చొరవ తీసుకుని దాతలను సంప్రదించి సహకారం అందించిన పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్‌ను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ ఏడుకొండలకు ఘన సన్మానం



**అనంతగిరి, ఆగస్టు 3 (నినాదం):** అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్య తలు స్వీకరిం చిన ఏడు కొండ లను వాయిల సింగవ రం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఏడుకొండలు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని, ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, కొల్లు సుబ్బారావు, చుండూరు మురళి, గుండ్లపల్లి వెంకన్న, బుర్రా పెద్ద వెంకన్న, బుర్రా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాప్రజాసేవే మార్గంగా.. అభివృద్ధే
లక్ష్యంగా నిరంతర శ్రమ..
గ్రామీణ ప్రాంతాల పురోభివృద్ధికే
ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం..
ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...



**దమ్మపేట, ఆగస్టు 3(నినాదం):** ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజల సంక్షేమానికి బాటలు వేస్తూ ప్రజాసేవే మార్గంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మందలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రూ. 57 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వారి హక్కులు, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

### రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ..




అనంతరం మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆదినారాయణ సందర్శించారు. కార్యాలయ పరిపాలనా పరమైన అంశాలపై ట్రైనీ కలెక్టర్ (తహశీల్దార్) తో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని, సిబ్బంది హాజరు పట్టికను, పలు రికార్డులను స్వయంగా పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని సూచించారు. ప్రజా సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలని మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజల అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రైతాంగానికి సంబంధించిన ధరణి సమస్యలు, పోడు భూముల పట్టాల పెండింగ్ దరఖాస్తులు, ఇతర భూ వివాదాల దస్త్రాలను వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పించుకోకుండా జవాబుదారీతనంతో పనిచేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఆత్మ కమిటీ చైర్మన్, తహశీల్దార్, జిల్లా మరియు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఆర్టీసీ డిపో మేనేజర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అక్రమ వడ్డీ వ్యాపారులు, భూ ఆక్రమణదారులపై
# క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

– తుడుందెబ్బ డిమాండ్..

**గుండాల, ఆగస్టు 3 (నినాదం):** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ, గుండాల మండలం ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున 1/70 పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలులో ఉన్నప్పటికీ, వాటి అమలులో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపించారు. గిరిజనేతరులు ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీకి అప్పులు ఇస్తూ, ఆదివాసుల భూములతో పాటు ప్రభుత్వ భూములను కూడా అక్రమంగా స్వాధీనం చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మండలంలో అధికారిక లైసెన్స్ కలిగిన వడ్డీ వ్యాపారులు ఏడుగురు మాత్రమే ఉన్నప్పటికీ, అనధికారికంగా సుమారు 50 మంది వరకు వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ ఆదివాసులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా, 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ గుండాల మండల కేంద్రంలో సుమారు 38 మంది గిరిజనేతరులు ఇంటి స్థలాలు కొనుగోలు చేసి రెండు, మూడు అంతస్తుల భవనాలు నిర్మించుకున్నారని తెలిపారు. గుండాల మండల కేంద్రం నుంచి పెట్రోల్ బంక్ వరకు ఒక గుంట భూమి రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్నాయని, ఇది చట్టవిరుద్ధమైన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి నిదర్శనమని అన్నారు. ఇటీవల కేవలం ఇద్దరు పెట్టుబడిదారుల పేర్లే ప్రచారంలోకి వచ్చినప్పటికీ, వాస్తవానికి మండలంలో సుమారు 50 మంది వరకు అక్రమ వడ్డీ వ్యాపారులు ఉన్నారని తెలిపారు. వీరందరిపై తెలంగాణ వడ్డీ వ్యాపార నియంత్రణ చట్టం, 1/70 నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకపోతే తుడుందెబ్బ ఆధ్వర్యంలో దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, పూనెం బాలకృష్ణ, గుంపిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు పూనెం శ్రీను, కోర్స శ్రీను, తంగెల్ల భద్రయ్య, జిల్లా అధ్యక్షులు దుగ్గారపు వీరభద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్జ ఎర్రయ్య, జిల్లా నాయకులు చింత వెంకటేశ్వర్లు, మోకాళ్ళ కన్నయ్య, సూర్నబాక రామారావు, ఈసం లక్ష్మయ్య, సుతారి వెంకన్న, గుండాల మండల అధ్యక్షులు గోవింద నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ మహేందర్, ఇల్లందు మండల నాయకుడు ఈశాం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వడ్ల సత్యనారాయణ,

జిల్లా ప్రధాన కార్యదర్శిగా దత్తు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక





**ఎల్బీనగర్, ఆగస్ట్ 3, (నినాదం):** ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వడ్ల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్య దర్శిగా దత్తు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుక్కుగూడలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, శాసనమండలి సభ్యులు నెల కంటి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ హాజరైనారు. మహాసభలలో జిల్లా నలుమూలల నుండి 250 మంది ప్రతినిధులు అనేక సమస్యలపై తీర్మానాలు చర్చించుకోవడం జరిగింది భవిష్యత్తు కర్తవ్యం మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించుకోవడం జరిగిందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగిందన్నారు. తమతో పాటు 9మంది ఆఫీస్ బేరర్స్, 35 మంది కార్యవర్గ సభ్యులుగా, 57 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నట్లు తెలిపారు. మాకు ఏఐటీయూసీ రాష్ట్రనాయకత్వం ఇచ్చిన బాధ్యతను కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడుతామని, కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా నాయకత్వం పానుగంటి పర్వతాలు రామస్వామి మిగతా ఆఫీస్ బేరర్లకు ప్రత్యేకమైనటువంటి తెలియజేశారు.

## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో సత్యనారాయణ

డ్రైనేజీ సమస్యను వివరిస్తున్న సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి





**ములకలపల్లి , ఆగస్టు 03 (నినాదం ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముఖమామిడి ఏకలవ్య పాఠశాలను ఎంపీడీవో సత్యనారాయణ. సోమవారం పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిలో పరిశుభ్రత, వంట చేస్తున్న తీరు, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఏకలవ్య పాఠశాల లో ఉపయోగించిన మురుగునీరు రైతుల పంట పొలాల కాలువకు వెళ్తున్న సమస్యను గుర్తించి డ్రైనేజీ సమస్య పై పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావుకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ మాట్లాడుతూ. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, మంచి నీరు, నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పాం శాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని. డ్రైనేజీ నీరు పంట పొలాల్లోకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని సూచించారు. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. ఏకలవ్య పాఠశాల డ్రైనేజీ సమస్యపై శనివారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కి వివరించగా సోమవారం సంబంధించిన అధికారులను పంపి డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం సంతోషకరమని. మన పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల అభివృద్ధి చాలా ముఖ్యం అని పాఠశాలలో ఉన్న సమస్యలను పంచాయతీ తరపున పరిష్కరించడానికి కృషి చేస్తాం అని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా పరిశుభ్రత పాటించాలి అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉపాధ్యాయులు అధికారులకు పాఠశాలలో ఉన్న ఇతర సమస్యలను వివరించారు. అధికారులు వాటన్నింటినీ నోట్ చేసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

– మాజీ ఎంపీపీ ముక్తి సత్యం ఎమ్మెల్యేకు వినతి



**గుండాల, ఆగస్టు 3 (నినాదం):** గుండాల మండల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం సోమవారం మణుగూరులోని సింగరేణి గెస్ట్ హౌస్‌లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి, మండలంలోని పలు అభివృద్ధి సమ స్యలను వివరించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముత్తాపురం నుంచి పెద్దతోగు వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడంతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రంలోని సమస్యలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ముక్తి సత్యం తెలిపారు.

## కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన బీజేపీ ఆపతి వెంకట రామారావు

**తల్లాడ, ఆగస్టు 3(నినాదం ):** తల్లాడ మండలం అన్నారుగూడెం క్లస్టర్ కు పూర్తి స్థాయి వ్యవసాయ విస్తరణ అధికారి ఎఈఓ ని తక్షణమే నియమించాలని సోమవారం కలెక్టరేట్ జరిగిన గివెన్స్ డే కు బీజేపీ జిల్లా నాయకుడు ఆపతి వెంకట రామారావు హాజరై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ నాయకులు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ తల్లాడ మండలం అన్నారుగూడెం గోపాలపేట గ్రామాలకు సంబంధించిన అన్నారుగూడెం కస్టర్ లో గత మూడు నెలలుగా వ్యవసాయ విస్తరణ అధికారి లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటల సాగుకు సంబంధించిన సాంకేతిక సూచనలు ప్రభుత్వ పథకాల అమలు పంట నమోదు ఏరువులు విత్తనాల పంపిణీ వంటి వ్యవసాయ సేవలు సకాలం లో అందడం లేదని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. వినతి పత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యను సానుకూలంగా పరిశీలించి. అన్నారుగూడెం కస్టరుకు త్వరితగతిన వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించేందుకు సంబంధించిన వ్యవసాయ శాఖ అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆపతి వెంకటరామారావు కోరారు.

